తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 104 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజీలు : 08 ఆదివారం 15 - 11 - 2026 వెల రూ. 2 రూ/

తెలంగాణ గిగ్‌వర్కర్లకు
సామాజిక భద్రత, సంక్షేమ పథకం

- రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం
- సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభం
- ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- హైదరాబాద్‌లో జరిగిన సభకు ముందు గిగ్ వర్కర్ల భారీ బైక్ ర్యాలీ
- అనంతరం గిగ్ వర్కర్లతో రాహుల్ ముఖాముఖి



హైదరాబాద్ :

తెలంగాణలో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వారికి రూ.5 లక్షల జీవిత బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని జయభేరీ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' విధివిధానాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు కష్టానికి తగిన ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాహుల్ గాంధీని కలిసిన గిగ్ వర్కర్లు తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేదని సమస్యలు వివరించారని గుర్తుచేశారు. వారికి న్యాయం చేస్తామని అప్పట్లో రాహుల్ హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.వివిధ రంగాలకు చెందిన పలువురి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.సభకు ముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ - మిగతా 2 లో



కాంగ్రెస్ హామీలపై
ప్రశ్నించిన కేటీఆర్

- 'తెలంగాణ సొమ్ముతో పర్యటిస్తున్న రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి'
- కాంగ్రెస్ హామీల అమలుపై ప్రశ్నించిన కేటీఆర్
- 42 శాతం రిజర్వేషన్ల హామీ అమలుకు నోచలేదు
- కాంగ్రెస్ హామీల అమలుపై కేటీఆర్ మరోసారి ప్రశ్నలు లేవనెత్తారు

హైదరాబాద్ :

హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత - మిగతా 2 లో

విదేశాల్లో భారత ప్రతిష్టను
రాహుల్ గాంధీ దెబ్బతీస్తున్నారు



- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్
- దేశంలో ప్రజాస్వామ్యం లేకపోతే రాహుల్ పాదయాత్ర ఎలా సాధ్యమైందన్న ఈటల
- ఎన్నికల మేనిఫెస్టో హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

హైదరాబాద్ :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో - మిగతా 2 లో

ఐదేళ్ల పాటు ఎల్‌నినో ప్రభావం!

- కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యే అవకాశం!!
- ఎల్‌నినో కారణంగా జరిగే నష్టాలపై ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అధ్యయనం చేసి నివేదికను విడుదల చేసింది
- అందులో ఎల్‌నినో ప్రభావిత రంగాల గురించి వివరించింది



ఢిల్లీ :

ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన ఉత్పాదకత, ద్రవ్యోల్బణం తదితర కారణాలతో రానున్న ఐదేళ్లలో జీడీపీ 1.8 నుంచి 2 శాతం వరకు క్షీణించొచ్చని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అధ్యయనం వెల్లడించింది. ఈ మేరకు ఎల్‌నినో ప్రభావం, దాని ద్వారా సంభవించే ఆర్థిక నష్టాల అంచనాలపై 'బలమైన ఎల్‌నినో – చెరిగిపోని నష్టాలు' పేరిట తన - మిగతా 2 లో

రాజకీయాల్లో పోటీ..
అభివృద్ధిలో సహకారం



- మోదీతో సాన్నిహిత్యంపై డీకే శివకుమార్
- అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తామన్న డీకే శివకుమార్
- మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందన
- రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్య

ఢిల్లీ :

రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందిస్తూ.. రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్యానించారు. "రాజకీయాల్లో పోటీ - మిగతా 2 లో

సీనియర్ నటుడు
గిరిబాబు కన్నుమూత

- టాలీవుడ్ లో విషాదం
- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన గిరిబాబు
- 600కి పైగా చిత్రాల్లో నటించిన గిరిబాబు



ఇద్దరు విద్యార్థులకు
ఒకే ఆధార్ నంబర్

- ఇబ్బంది పడుతున్న స్టూడెంట్స్
- 'ఆధార్' వ్యవస్థలో ఒక విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది
- రెండు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్ ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు

ఢిల్లీ :

భారత పౌరులకు ప్రత్యేక గుర్తింపునిచ్చేందుకు రూపొందించిన 'ఆధార్' వ్యవస్థలో అరుదైన ఘటన వెలుగులోకి వచ్చింది. వేర్వేరు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్ కేటాయించబడటం గమనార్హం. ఈ సాంకేతిక తప్పిదం కారణంగా ఆ ఇద్దరు విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా - మిగతా 2 లో

అమరావతి
మెగా రైల్వేస్టేషన్ రూట్



- గంటకు 160 కి.మీ వేగంతో వెళ్లేలా ట్రాక్!
- ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 58.1 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్
- కృష్ణా నదిపై 4.5 కిలోమీటర్ల మేర భారీ ఐకానిక్ వంతెన
- తాడికొండ సమీపంలో అమరావతి ప్రధాన రైల్వే స్టేషన్
- కొప్పరపూరు వద్ద 230 ఎకరాల్లో భారీ రైల్వే టెర్మినల్

అమరావతి :

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రైల్వే కనెక్టివిటీ కల్పించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. అమరావతి మీదుగా వెళ్లే రైల్వే లైన్ రూట్, రాజధాని ప్రధాన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే ప్రదేశం, భారీ టెర్మినల్ ప్రాంతాన్ని రైల్వే శాఖ దాదాపు ఖరారు చేసింది. గతంలో రూపొందించిన ప్రణాళికల్లో కొన్ని మార్పులు చేస్తూ తాజా రూపురేఖలను సిద్ధం చేశారు. రాజధాని ప్రాంతానికి పటిష్టమైన రోడ్డు, రైలు రవాణా వ్యవస్థను - మిగతా 2 లో



కోస్తాంధ్రకు
తుపాను హెచ్చరిక
18 నుంచి భారీ వర్షాలు!

- బంగాళాఖాతంలో క్రమంగా బలపడుతోన్న అల్పపీడనం
- కోస్తాంధ్ర, ఒడిశాలలో 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన
- సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక

అమరావతి :

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడుతూ కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వైపు కదులుతోంది. ఇది రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం - మిగతా 2 లో

అసెంబ్లీ సమావేశాల్లో పెట్టుబడుల
రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు నమోదు చేసుకుంటే వెంటనే పని ప్రారంభించేలా స్వీయ ధ్రువీకరణ విధానంలో అనుమతులిస్తామని నెలరోజుల్లో దీన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి :

రిలయన్స్ రూ.2.73 లక్షల కోట్ల ఎంఓయూపై సంతకం చేసింది.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు నమోదు చేసుకుంటే వెంటనే పని ప్రారంభించేలా స్వీయ ధ్రువీకరణ విధానంలో అనుమతులిస్తామని నెలరోజుల్లో దీన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'పరిశ్రమలకు అనుమతుల్ని సులభతరం చేస్తున్నాం. అధికశాతం పరిశ్రమలకు 'డీమ్డ్ క్లాజ్' (అనుమతి లభించినట్లుగా భావించే నిబంధన) కింద స్వీయ ధ్రువీకరణతో కొన్ని అనుమతులు ఆటోమేటిక్‌గా ఇస్తాం. కొన్నింటికి నిపుణుల బృందాల్ని నియమించి వారి బాధ్యతతో అనుమతులిస్తాం. 20% పరిశ్రమలకు ప్రభుత్వం నిర్దిష్ట కాలపరిమితిలోపు రియల్‌టైమ్‌లో అనుమతులు ఇస్తుంది. పరిశ్రమ పెట్టడానికి ఇకపై కాళ్లరిగేలా తిరిగే పరిస్థితి ఉండదు' అని స్పష్టం చేశారు.31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమంలో, అనంతరం విలేకరుల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'భాగస్వామ్య సదస్సు, ప్రాంతీయ సమావేశాల ద్వారా రూ.9.89లక్షల కోట్ల పెట్టుబడులకు 303 అవగాహన ఒప్పందాలు చేసుకున్నాం. కియా పెనుకొండలో 2 బిలియన్ డాలర్ల

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 15 - 11 - 2026

సంపాదకీయం

శాంతి ఆశలు!



దాదాపు తొమ్మిదినెలల విరామం తరువాత, రష్యా--ఉక్రెయిన్ మధ్య నేరుగా శాంతిచర్చలు జరగడం విశేషమే. అబుదాబిలో అమెరికా మధ్యవర్తిత్వంతో ఈ రెండుదేశాల ప్రతినిధుల మధ్య నవంబరు 10, 11 తేదీల్లో జరిగిన కీలక చర్చలు గొప్ప ఫలితాన్నేమీ సాధించకపోయినా ఒక మంచి ముందడుగు. ఈ చర్చల్లోనే యుద్ధవిరమణ ఒప్పందం కుదిరిపోతుందని మిగతా ప్రపంచం కూడా ఆశించలేదు. ఈ చర్చల తరువాత అమెరికా అధ్యక్షుడి అల్లుడైన జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్కాఫ్ మాస్కో చేరుకొని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలు జరిపిన్నట్టు, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ భేటీ కాబోతున్నట్టు వార్తలు వింటున్నాం. అబుదాబి చర్చల ఫలితంగా రష్యా, ఉక్రెయిన్‌లు భారీస్థాయిలో యుద్ధఖైదీల మార్పిడికి అంగీకరించినందున, ఇరుపక్షాలు కనీసం చెరో వెయ్యిమంది సైనికులను విడుదల చేసే అవకాశం ఉన్నది. దౌత్యచర్చలు జోరుగా సాగుతున్నంత మాత్రాన ఉభయ దేశాలు క్షేత్రస్థాయిలో తమ యుద్ధతీవ్రతను ఏమీ తగ్గించలేదన్నది వేరే విషయం.ఫిబ్రవరిలో నిలిచిన చర్చలు తిరిగిపట్టాలెక్కడం, కొద్దినెలల్లోనే శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నదని ఉక్రెయిన్ అధ్యక్షుడు ఇటీవల ఓ మాట అనడం ఐదేళ్ళ ఈ యుద్ధానికి త్వరలోనే ముగింపు లభిస్తుందన్న ఆశని అధికం చేస్తోంది. డాన్‌బాస్ ప్రాంతాన్ని పూర్తిగా తన అధీనంచేస్తేనే ఉక్రెయిన్ కోరుతున్న శాంతి సాధ్యమని రష్యా పట్టుబడుతున్నది. ఇందుకు కీవ్ అంగీకరించకపోవడం సహజమే కనుక, ప్రతిష్ఠంభన ఊహాతీతమైనదేమీ కాదు. అయితే, అమెరికా ప్రతినిధులు పుతిన్‌తో నేరుగా భేటీ అయినందున కొన్ని అంశాల్లో ఆయన కఠిన వైఖరిని సడలించగలుగుతారని విశ్లేషకుల నమ్మకం. ప్రధానంగా యూరోపియన్ దేశాలకు కూడా ఈ చర్చల్లో భాగస్వామ్యం కల్పించాలన్నది అమెరికా, ఉక్రెయిన్ ప్రయత్నం. అయితే, శాంతిచర్చల్లో యూరప్ జోక్యానికి పుతిన్ ససేమిరా అంటున్నారు. ఈ చర్చలు జరుగుతున్నప్పుడే దబ్లిన్‌లో నలభై యూరోపియన్ దేశాలు సమావేశమై రష్యాపై ఆంక్షలు విధించడం గురించి మాట్లాడుకోవడం ఈ మేరకు ఒత్తిడిపెంచడానికే. ఈ సమావేశంలో జెలెన్‌స్కీ కూడా ఉన్నారు. ట్రంప్ ఏలుబడిలో ఉన్న అమెరికా మధ్యవర్తిత్వం మీద యూరప్‌కు అనుమానాలు ఉండటం, పుతిన్‌కు అనుకూలమైన నిర్ణయాలతో, నిబంధనలతో ఉక్రెయిన్ మీద ట్రంప్ ఒత్తిడిపెంచే ప్రమాదం ఉన్నదని భయపడటం సహజం. ఉక్రెయిన్ అధినేతతో ఆయన గతంలో ఎలా మాట్లాడారో, మళ్ళీ కొంతకాలంపాటు ఆయన పక్షాన ఉన్నాక, ఇప్పుడు ఎలా వ్యవహరిస్తున్నారో తెలియనిదేమీకాదు.కీలక భూభాగాలు, యుద్ధానంతర భద్రతాహామీలు, యూరప్ పాత్ర, దాని భవిష్యత్తు ఇత్యాది అంశాల విషయంలో ప్రస్తుతానికి చర్చల్లో అడుగుముందుకు పడకపోయినా, ఇరాన్‌తో అమెరికా మొదలుపెట్టిన యుద్ధం కారణంగా నిలిచిన ఈ దౌత్యప్రక్రియ తిరిగి పట్టాలెక్కినట్టే. ఈ చర్చలకు ఒకరోజు ముందు భారతప్రధాని నరేంద్రమోదీతో జెలెన్‌స్కీ ఫోన్‌లో మాట్లాడారు. చర్చలను ముందుకు తీసుకెళ్ళడంలోనూ, ఆహారధాన్యాల ఎగుమతి కారిడార్లను కాపాడటంలోనూ మోదీ సహాయాన్ని జెలెన్‌స్కీ కోరారు. శాంతిప్రయత్నాలకు భారత్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మోదీ హామీ ఇచ్చినట్టుగా వార్తలు వచ్చాయి. ఆ తరువాత భారత్--రష్యా విదేశాంగమంత్రుల మధ్య కూడా టెలిఫోన్ సంభాషణ జరిగింది. అటు రష్యా, ఇటు ఉక్రెయిన్‌తో సమాన సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తున్నందున ఉభయ దేశాలను ఎంతోకొంత ప్రభావితం చేయగలస్థితిలో భారత్ ఉన్నది. యుద్ధాన్ని ఆపగలిగేస్థాయిలో భారత్ మధ్యవర్తిత్వం లేకపోవచ్చునుగానీ, వాణిజ్యనౌకలకు భద్రత, ప్రపంచదేశాలకు, అతిముఖ్యంగా దక్షిణ దేశాలకు ఆహారధాన్యాల సరఫరా వంటి ఎజెండాతో భారత్ వ్యవహరిస్తోంది. యుద్ధం కారణంగా ఆహారకొరత ఏర్పడకుండా భారత్ ఆ రెండుదేశాలపై ఒత్తిడిపెంచుతోంది. ఆహారం, ఇంధనం ఆధారంగా ఇరుదేశాలు ఒక అవగాహనకు రావచ్చునని గతంలోనే భారత్ ఒక రోడ్‌మ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే.ఉక్రెయిన్ ధాన్యం, రష్యా ఇంధనం నల్లసముద్రం మీదుగా నిక్షేపంగా ప్రయాణించగలిగితే అది భారత్ దౌత్యవిజయమే కాక, ఆ దేశాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచి, రేపటి రోజుల్లో మరిన్ని అడుగులు ముందుకు పడేందుకు ఉపకరిస్తుంది. అమెరికా మధ్యవర్తిత్వంలో, యూరప్ భాగస్వామ్యంతో మలివిడత చర్చలకు పుతిన్ అంగీకరించారన్న సమాచారం ఫిబ్రవరిలో ఐదేళ్ళు నిండుతున్న ఈ యుద్ధం అనతికాలంలోనే ముగుస్తుందన్న నమ్మకాన్ని మరింత పెంచుతోంది.

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక.. 18 నుంచి భారీ వర్షాలు!

మొదటిపేజీ తరువాయి - ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో నవంబర్ 18, 19 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ఆగ్నేయ బంగాళాఖాతంలో, అండమాన్ సముద్రానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 15వ తేదీ ఉదయానికి వాయుగుండంగా, ఆ తర్వాత మరింత తీవ్రమై నవంబర్ 16 సాయంత్రం నాటికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా రూపాంతరం చెందుతుందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ కారణంగా అండమాన్ నికోబార్ దీవుల్లో నవంబర్ 16 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. అలాగే, మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేసింది.ముఖ్యంగా నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలోకి, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోకి, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని అధికారులు సూచించారు.ఇటీవలే 'అర్నాట్', 'మురసు' తుపానులు ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అనుభవాల దృష్ట్యా తాజా హెచ్చరికలను తీవ్రంగా పరిగణించి, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ గిగ్‌వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకం

మొదటిపేజీ తరువాయి - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం జయభేరీ గ్రౌండ్స్‌లో రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలు, డిమాండ్లను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ దెబ్బతీస్తున్నారు

మొదటిపేజీ తరువాయి -



నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశ ప్రతిష్టను దిగజార్చేలా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు. విదేశీ గడ్డపై భారత ఎన్నికల వ్యవస్థను, సుప్రీంకోర్టును రాహుల్ గాంధీ అపహాస్యం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ మాటలు, తీరు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతలా లేవని ఎద్దేవా చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని రక్షించే సైనికులను కూడా అవమానించేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేకపోతే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర ఎలా చేయగలిగారని ఆయన నిలదీశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. "హైదరాబాద్‌కు వచ్చే ముందు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల గురించి రాహుల్ మాట్లాడారా. ఎన్నికల మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారు. విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ లేదు" అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

అసెంబ్లీ సమావేశాల్లో పెట్టుబడుల రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం

మొదటిపేజీ తరువాయి -

హీరో మోటార్స్, ఐటీసీ పీ4లో చేరాయి. 2024 జూన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడులను పైప్‌లైన్ చేసింది. ఇది దేశంలోనే అత్యధికం. తిరుపతిని గ్లోబల్ డిజైన్‌హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. మొదటిదశలో 5,000 ఎకరాలు కేటాయించి ఐఐటీలు, కేంద్రంతో కలిసి పనిచేస్తాం.రష్యాకు చెందిన 'రుసల్' సంస్థ అల్యూమినియం ప్లాంటు ఏర్పాటుకు ఆసక్తిగా ఉంది. వచ్చే ఏడాది నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖ భాగస్వామ్య సదస్సుకు కుటుంబంతో వచ్చేందుకు మీ క్యాలెండర్లలో తేదీల్ని రిజర్వు చేసుకోండి. కుటుంబంతో అరకులోయ వెళ్లి అరకు కాఫీ ఆస్వాదిద్దాం. 2 రోజుల సదస్సుతో పాటు 3 రోజుల పర్యాటక ప్యాకేజీ అందించే ఆలోచన చేస్తున్నాం' అని చెప్పారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో పెట్టుబడుల రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. వివరాలు ఆయన మాటల్లో తిరుపతిలో స్పేస్‌సిటీ పెట్టాక చాలామంది ఆసక్తికరమైన ప్రణాళికలు చెబుతున్నారు. అంతరిక్షంలోనే డేటాసెంటర్ పెట్టి, దానిద్వారా డేటా అందించే ప్రణాళిక ఒకరు చెప్పారు. అంతరిక్షం నుంచి భూమి కంటే 7-8 రెట్లు ఎక్కువ సౌరశక్తిని గ్రహించి లేజర్ టెక్నాలజీ ద్వారా ఇంటికి చేరవేసేలా పరిశోధనలు జరుగుతున్నాయి. సూర్యుడు 24 గంటలూ ఏదో ఒక జోన్‌లో ప్రకాశిస్తూనే ఉంటాడు కాబట్టి, అక్కడి నుంచి కాంతిని తీసుకొని అవసరమైన చోటికి అందిస్తామంటే కొందరు ఎగతాళి చేస్తున్నారు. వీళ్లను ఏమనాలో అర్థం కాదు.తుపాను ప్రభావంపై ఇటీవల హెచ్చరికలు చేస్తే కాకినాడలో ఒకరు ఎగతాళి చేస్తూ 'ఈ ప్రభుత్వానికి ఏమీ తెలియదు. తుపాను వస్తుందని సెలవు ప్రకటించారు. తుపాను ఎక్కడ, ఎప్పుడు వస్తుంది? ఎండ కాస్తోంది' అని వీడియో పెట్టారు. సరిగ్గా అదేరోజు రాత్రి 10.30 గంటలకు అతలాకుతలం చేసింది. విమర్శలు చేసినవారి నోరు మూతపడింది. తెల్లారేసరికి ఆకాశం నిర్మలమైంది. మూడు రోజులకు మరో తుపాను వచ్చింది. అకస్మాత్తుగా 28 సెం.మీ. వర్షం కురిసింది. తర్వాత మళ్లీ ఎండ కాసింది. సాంకేతికత విషయంలో అర్థం కాకపోతే నేర్చుకోవాలి.పెట్టుబడిదారులకు నిర్దిష్ట ప్రయోజనాలకే భూమి ఇస్తున్నాం. దాన్ని ఇతర అవసరాలకు మళ్లించలేరు. ఉల్లంఘిస్తే రద్దుచేస్తాం. నిర్దిష్ట కాలపరిమితి ఉంటుంది. ప్రతి ఎంఓయూను, భూకేటాయింపును సమీక్షిస్తాం. సక్రమంగా ఉపయోగించుకుంటే విస్తరణకు సహకరిస్తాం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది. రాష్ట్ర విభజన కారణంగా జరిగిన నష్టం కంటే 2019-24 మధ్య వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధ్వంసం వల్ల ఐదురెట్ల నష్టం జరిగింది. ఇప్పుడు మొదట్నుంచి పునర్‌నిర్మిస్తున్నాం.దేశంలోని 28 రాష్ట్రాలు పరస్పరం పోటీ పడుతున్నాయి. ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడికే పెట్టుబడిదారులు వెళ్తారు. గత ప్రభుత్వంలో సరఫరాదారులు పారిపోయారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ విశ్వసనీయత చూసి విస్తరణకు వస్తున్నారు. విశ్వసనీయత అనేది దశాబ్దాల కృషితో వస్తుంది. దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి పనిచేయాలనేదే మా సంకల్పం. ఇటీవల తుపానులు వచ్చినప్పుడు విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులకు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక ముఖ్యమంత్రులను అడిగితే వెంటనే సిబ్బందిని పంపారు. మూడురోజుల్లో పరిస్థితిని చక్కదిద్దాం. పోటీ పడతాం కలిసి పనిచేస్తాం. గోదావరి-కావేరి అనుసంధానం జరిగితే నాలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు ముగిసిపోతాయి.చేనేత నుంచి ఏఐ, ఏరోస్పేస్ గ్రీన్ హైడ్రోజన్, అధునాతన తయారీ రంగం వరకు ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ ప్రయాణించింది. గతంలో మనం ఆంత్రప్రెన్యూర్స్ అనే వాళ్లం ఇప్పుడు 'ఆంధ్రాప్రెన్యూర్స్' అంటున్నారు. గతంలో 'ఒక కుటుంబం - ఒక ఐటీ నిపుణుడు' అని పిలుపునిస్తే అది ఆంధ్ర ప్రజల్ని ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగినవారిగా మార్చింది. ఇప్పుడు 'ఒక కుటుంబం-ఒక ఏఐ నిపుణుడు, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' అని పిలుపునిస్తున్నా. మహిళా పారిశ్రామికవేత్తలు అద్భుతంగా రాణిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికల్లో 60% మందికి పైగా మహిళలకు అవకాశాలు కల్పించాం. పదిమంది మేయర్లలో 8 మంది మహిళలే. సీఐఐ ప్రెసిడెంట్ డిజిగ్నేట్ సుచిత్ర ఎల్ల సహకారంతో మరింతమంది మహిళా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహిస్తాం.

అమరావతి మెగా రైల్వేస్టేషన్ రూట్ ఖరారు

మొదటిపేజీ తరువాయి -

అనుసంధానించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్నారు.ఎర్రుపాలెం (ఖమ్మం జిల్లా), నంబూరు (ఉమ్మడి గుంటూరు జిల్లా) మధ్య నిర్మించనున్న కొత్త రైల్వే కారిడార్ పొడవును గతంలో ప్రతిపాదించిన 56.53 కిలోమీటర్ల నుంచి 58.1 కిలోమీటర్లకు సవరించారు. ఈ మార్గంలో గరిష్ఠంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు రాకపోకలు సాగించే విధంగా అత్యంత ఆధునిక సాంకేతికతతో ట్రాక్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో కృష్ణా నదిపై సుమారు 4.5 కిలోమీటర్ల పొడవైన అద్భుతమైన ఐకానిక్ వంతెన ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వీటితో పాటు మొత్తం 32 భారీ వంతెనలు, 92 చిన్న వంతెనలు, రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా 12 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు/అండర్ బ్రిడ్జిలు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు.రాజధాని కోర్ క్యాపిటల్ ఏరియాలో భాగంగా, తాడికొండకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ప్రధాన అమరావతి రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. దీనితో పాటు సుదూర ప్రాంతాల రైళ్ల నిర్వహణ కోసం కొప్పరావూరు వద్ద దాదాపు 230 ఎకరాల విస్తీర్ణంలో భారీ టెర్మినల్‌ను ప్రతిపాదించారు. 24 ఎల్‌హెచ్‌బీ (ఎల్‌హెచ్‌బీ) కోచ్‌లు కలిగిన భారీ రైళ్లను సులభంగా హ్యాండిల్ చేసేలా దీనిని తీర్చిదిద్దనున్నారు. ఈ టెర్మినల్‌లో 9 ప్రధాన ప్లాట్‌ఫామ్‌లు, 6 సైడ్ లైన్లు, రైళ్ల నిర్వహణకు అవసరమైన పిట్ లైన్లు, మరో 12 స్టేబ్లింగ్ లైన్లు ఏర్పాటు కానున్నాయి. ఈ మెయింటెనెన్స్ హబ్, టెర్మినల్ నిర్మాణం కోసం అవసరమైన భూమిని కేటాయించాలని రైల్వే శాఖ ఇప్పటికే ఏపీ సీఆర్‌డీఏను కోరింది.ఈ కొత్త రైల్వే మార్గంలో మొత్తం తొమ్మిది స్టేషన్లు రానున్నాయి. పెద్దపురం, చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపల్లి, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పరావూరు మీదుగా రైలు మార్గం సాగుతుంది. వీటిలో పెద్దపురం, పరిటాల, అమరావతి, కొప్పరావూరు స్టేషన్లను క్రాసింగ్ స్టేషన్లుగా అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎర్రుపాలెం, నంబూరు స్టేషన్లను కీలక రైల్వే జంక్షన్లుగా మార్చనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు వేగవంతమైన, అత్యాధునిక

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత

మొదటిపేజీ తరువాయి -

తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో టాలీవుడ్ పరిశ్రమలో విషాద ఛాయలు అలముకున్నాయి.గిరిబాబు పూర్తి పేరు యర్రా శేషగిరిరావు. ఆయన 1946 జూన్ 8న ఉమ్మడి ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించారు. చిన్నతనం నుంచే నాటకాలు, కళారంగంపై ఉన్న ఆసక్తితో ఆయన సినిమా రంగం వైపు అడుగులు వేశారు. 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంతో ఆయన నటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. ప్రారంభంలో కథానాయకుడిగా కొన్ని సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ప్రతినాయకుడిగా (విలన్), హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారి తనదైన ప్రత్యేక శైలితో ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో గిరిబాబు 600కు పైగా చిత్రాల్లో నటించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, మోహన్ బాబు వంటి అగ్ర కథానాయకులందరితోనూ కలిసి నటించిన అనుభవం ఆయన సొంతం. 1977లో వచ్చిన పౌరాణిక చిత్రం 'కురుక్షేత్రం'లో దుశ్శాసనుడి పాత్రలో ఆయన చూపిన నటన ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోయింది. ఆ తర్వాత జ్యోతి, మెరుపు దాడి, పసివాడి ప్రాణం, బాలగోపాలుడు, హలో బ్రదర్, సిసింద్రి, లిటిల్ సోల్జర్స్, నిన్నే పెళ్లాడతా, చంద్రలేఖ, నువ్వే కావాలి వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలను పోషించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త తరం హీరోల చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. మహేశ్ బాబు 'అతడు' చిత్రంలో హీరోయిన్ తండ్రిగా ఆయన చేసిన నటన విశేష ఆదరణ పొందింది. అలాగే గమ్యం, అ ఆ, గీత గోవిందం, డిస్కో రాజా, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, జాతి రత్నాలు వంటి సినిమాల్లో విభిన్న పాత్రలతో చివరి వరకూ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.గిరిబాబు కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా కూడా పరిశ్రమకు విశేష సేవలందించారు. ఆయన స్వీయ దర్శకత్వంలో 'రణరంగం' (1985), 'ఇంద్రజిత్' (1990), 'నీ సుఖమే నే కోరుతున్నా' (2008) వంటి సినిమాలు తెరకెక్కాయి. అలాగే 'మెరుపు దాడి', 'దేవతలారా దీవించండి' వంటి పలు చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. గిరిబాబు మరణం పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. గిరిబాబుకు ఇద్దరు సంతానం కాగా, పెద్ద కుమారుడు రఘుబాబు ప్రముఖ కమెడియన్ గా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు బోసుబాబు గతంలో ఓ చిత్రంలో నటించారు. గిరిబాబు అర్ధాంగి శ్రీదేవి 2018లో కన్నుమూశారు.

రాజకీయాల్లో పోటీ.. అభివృద్ధిలో సహకారం

మొదటిపేజీ తరువాయి - పడతాం.. అభివృద్ధిలో సహకరించుకుంటాం" అని పేర్కొన్నారు. బెంగళూరులో శుక్రవారం పింక్‌లైన్ మెట్రో ప్రారంభోత్సవం సహా పలు కార్యక్రమాల్లో మోదీతో శివకుమార్ సరదాగా మాట్లాడటం, సన్నిహితంగా మెలగడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. దీనిపై శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఆ సందర్భా లను ఎవరికి నచ్చినట్లు వారు అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజాప్రతినిధిగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలను ప్రస్తావించానని తెలిపారు.మేకెదాటు ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు ఇప్పించాలని మోదీని కోరినట్లు శివకుమార్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అఖిలపక్ష బృందంతో ఢిల్లీ వెళ్లేందుకు అంగీకరించాయని చెప్పారు. అటవీ, పర్యావరణ అనుమతులు సహా పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. కస్తూరిరంగన్ నివేదికను తిరస్కరించాలని, మెట్రో ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికి సాంకేతిక కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. మెట్రో ప్రాజెక్టు వ్యయంలో రాష్ట్రానికి సమాన వాటా ఇవ్వాలని, బెంగళూరులో 500 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాల లక్ష్యాన్ని చేరుకునేందుకు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని కోరినట్లు వివరించారు.డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ల నిర్మాణంపైనా మోదీతో చర్చించినట్లు చెప్పారు. బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరేగౌడతో కలిసి నగర అవసరాలను ప్రధానికి వివరించామన్నారు. ఇతర ప్రాంతాల్లో రహదారులు 18-20 శాతం మేర ఉంటే బెంగళూరులో ఆ వాటా 8 శాతమేనని తెలిపారు. భూసేకరణకు చదరపు అడుగుకు సుమారు రూ.50 వేల పరిహారం చెల్లించాల్సి వస్తోందని, అయినా ఫ్లైఓవర్ల నిర్మాణ వ్యయంలో రాష్ట్రం వాటా భరించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. రాష్ట్ర డిమాండ్లపై అఖిలపక్ష బృందంతో ఢిల్లీకి వెళతానని పునరుద్ఘాటించారు.ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై పూర్తి నివేదిక తీసుకున్న తర్వాత స్పందిస్తానని చెప్పారు. బెలగావిలోని సువర్ణ విధానసౌధ విద్యుత్ బిల్లుల బకాయిలపై మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్ అందుకుంటున్న రైతుల బిల్లులూ పెరిగాయని వివరించారు. వాటి మొత్తం రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు చేరిందన్నారు. కరవు కారణంగా రైతులు నీటి ట్యాంకులు నింపేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నారని, పరిస్థితిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఐదేళ్ల పాటు ఎల్‌నినో ప్రభావం!

మొదటిపేజీ తరువాయి - అధ్యయన నివేదికను విడుదల చేసింది. ఈ ఎల్‌నినో గతంలో ఏర్పడిన వాటి కన్నా అధిక నష్టాలను కలిగించనుందని నివేదికలో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సంభవించే నష్టాల్లో మూడింట రెండొంతుల భారం భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు ఇతర ఆగ్నేయాసియా దేశాలపైనే పడనుందని తెలిపింది.ఎల్‌నినో ప్రభావం పేద, గ్రామీణ కుటుంబాలపై తీవ్రంగా ఉంటుందని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ తెలిపింది. ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల కొరతతో ఆస్తులను అమ్ముకోవాల్సిన ప్రమాదముందని హెచ్చరించింది. నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసం అప్పటి వరకు దాచిన పొదుపు సైతం ఖర్చు చేయడంతో కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఎక్కువగా నష్టపోతాయని, కరవు ప్రభావిత ప్రాంతాల్లోని కార్మికుల ఆదాయం తగ్గే అవకాశం ఉందని వివరించింది. ప్రభావిత దేశాల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గుతుందని, దీంతో గత కొన్ని సంవత్సరాలతో పోలిస్తే అతి పెద్ద విపత్తుగా నిలిచిపోనుందని ఆక్స్‌ఫర్డ్ పేర్కొంది.తీవ్రమైన వేడి పంట దిగుబడులను తగ్గిస్తుండగా, వరదలు మూలధనాన్ని నాశనం చేస్తున్నాయి. దీంతో ఈ రెండు ప్రభావిత ప్రాంతాల్లో ఆహార ధరలు గణనీయంగా పెరగనున్నాయి.ప్రపంచ జీడీపీ 2027 నాటికి 0.6 శాతం, 2028 నాటికి 0.8 శాతం మేర తగ్గొచ్చు. ఆహార ధరల ద్రవ్యోల్బణంపై ఆధారపడే వ్యవస్థలు ఎక్కువగా నష్టపోతాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఎల్‌నినో ప్రభావం రానున్న 5 సంవత్సరాల పాటు కొనసాగుతుంది.ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో నష్టాలు పెరిగే కొద్దీ వినియోగదారులు మరింత జాగ్రత్త వహిస్తారు. దీంతో వచ్చే సంవత్సరం ప్రపంచ ఉత్పత్తి నష్టంలో సగం వరకు ఇవే ప్రధాన కారణాలవుతాయి.గతంలో సంభవించిన ఎల్‌న

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 15 - 11 - 2026

కర్నూలులో ప్రపంచ మధుమేహ దినోత్సవ అవగాహన ర్యాలీ



కర్నూలు (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలో వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని “మధుమేహాన్ని జయిద్దాం, ఆరోగ్యంగా జీవిద్దాం” అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకు ఆందోళనకరంగా పెరుగుతోందని, ముఖ్యంగా భారతదేశంలో ఈ సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. చాలామందికి తమకు షుగర్ వ్యాధి ఉందన్న విషయం కూడా తెలియకుండానే తిరుగుతున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా మధుమేహం కారణంగా తలెత్తే గుండె, కిడ్నీ, కంటి సంబంధిత తీవ్ర సమస్యలను నివారించవచ్చని తెలిపారు. మధుమేహం పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, సరైన ఆహార నియమాలు, రోజూ నడక, వ్యాయామం వంటి జీవనశైలి మార్పులతో పాటు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా దానిని పూర్తిగా అదుపులో ఉంచుకోవచ్చని వైద్యులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మధుమేహ నివారణ, జాగ్రత్తలపై ముద్రించిన అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. “ఆరోగ్యమే మహాభాగ్యం” అన్న నినాదంతో ఈ ర్యాలీ విజయవంతంగా ముగిసింది.

గుడిపాడు గ్రామంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ అనధికారిక వాహనాల సీజ్,

ఎన్నికల నిబంధనలపై అవగాహన



గూడూరు (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : కర్నూలు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోడుమూరు సీఐ తబ్రేజ్, గూడూరు ఎస్ఐ రాజాకుళాయప్ప ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బందితో కలిసి గుడిపాడు గ్రామంలో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు, సరైన అనుమతి పత్రాలు లేని అనధికారిక వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అవసరమైన ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని అధికారులు సూచించారు. అనంతరం త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలపై పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులు, కుల వివక్షను అరికట్టాలి సాకే హరి



రాయదుర్గం తెలుగుకలం నవంబర్ 14 : దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. శనివారం ఆయన రాయదుర్గం పట్టణ సీఐ దేవానంద్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 22న పట్టణంలోని కోతి గుట్టలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన హరిజన మల్లేష్ మరణంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా నేటికీ దళిత, గిరిజనులపై తీవ్రమైన అణచివేత, దోపిడీ, పీడనలు కొనసాగడం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం, కుల వివక్షత చూపడం అత్యంత దుర్మార్గమని, దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్మార్గమైన కుల వివక్షతకు వ్యతిరేకంగా చట్ట ప్రకారం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్షతను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, పోలీసు, రెవెన్యూ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా సామాజిక చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకుడు ఉలిగప్ప, సీనియర్ నాయకులు మర్డానప్ప, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు, బాధితులు మల్లికార్జున, ఈశ్వరు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జేఎన్టీయూలో ముగిసిన జనగణన శిక్షణా కార్యక్రమం



అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : అనంతపురం పట్టణం లోని జేఎన్టీయూలో గత రెండు రోజులుగా జరుగుతున్న జనగణన రెండవ దశలో భాగంగా, నవంబర్ 13న ప్రారంభమైన మొదటి విడత శిక్షణా కార్యక్రమం శనివారం సాయంత్రంతో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో భాగంగా చివరి రోజు క్షేత్రస్థాయిలో జనగణన యాప్ ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించే విధానాన్ని ప్రయోగాత్మకంగా నేర్పించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మాస్టర్ ట్రైనర్లు జి.ఎల్.ఎన్. ప్రసాద్ మరియు కిరణ్ పాల్గొని, జనగణన యాప్‌ను ఏవిధంగా ఉపయోగించాలో సిబ్బందికి వివరించడంతో పాటు, ప్రజలకు జనగణన ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ ఉప తహసీల్దార్ మధుసూదన్, ఉపాధ్యాయులు ఆదినారాయణ రెడ్డి, సత్య తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయ లడ్డూ పోటులో ఈవో పెంచల కిషోర్ విస్తృత తనిఖీలు

అగ్నిమాపక భద్రతా చర్యలపై సమీక్ష



కాణిపాకం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం లడ్డూ పోటు (ప్రసాదాల తయారీ కేంద్రం) నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీ పెంచల కిషోర్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇటీవల శ్రీకాళహస్తి దేవస్థానం లడ్డూ పోటులో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం నేపథ్యంలో, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆయన ఆలయ ప్రసాద తయారీ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా ఈవో పెంచల కిషోర్ లడ్డూ తయారీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల పనితీరును, గ్యాస్ సిలిండర్ల నిల్వ మరియు పైప్‌లైన్ వ్యవస్థలను, అలాగే విద్యుత్ వైరింగ్ భద్రతను స్వయంగా పర్యవేక్షించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న రక్షణ చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రసాదాల తయారీ సమయంలో కార్మికులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ దివాకర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ పవన్, లడ్డూ పోటు సిబ్బంది మరియు ఇతర దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

సుండిపెంటలో తొలిసారి పంచాయతీ ఎన్నికలు..

ఏకగ్రీవానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పిలుపు



శ్రీశైలం(తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : నంద్యాల జిల్లా శ్రీశైలం మండల పరిధిలోని సుండిపెంటలో తొలిసారిగా స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ) ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సుండిపెంటలోని రెడ్ల కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక నేతలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, సుండిపెంటకు గ్రామ పంచాయతీ హోదా రావడం తన చిరకాల స్వప్నమని, ఇప్పుడు తొలిసారి ఎన్నికలు జరగబోతుండటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకొచ్చి సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక సంఘాల నాయకులు వట్టి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంతో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలను పంచుకున్నారు. పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేసేందుకు గ్రామస్థులు, స్థానిక నాయకులందరం కలిసికట్టుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే సమక్షంలో హామీ ఇచ్చారు. మొత్తం 22 వేల జనాభా కలిగిన సుండిపెంట గ్రామ పంచాయతీలో 14,668 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. వీరిలో 7,554 మంది మహిళా ఓటర్లు కాగా, 7,113 మంది పురుష ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే అధికారులు పంచాయతీని 14 వార్డులుగా విభజించి, 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ నెల ఆఖరులోపు ఎన్నికలను పూర్తి చేసేందుకు సంబంధించిన నివేదికను ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు మండల స్థాయి అధికారుల ద్వారా తెలుస్తోంది.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం బీసీ బాలికల వసతి గృహాల్లో దోమతెరల పంపిణీ



ప్రొద్దుటూరు (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని ఏబీఎం స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల, ఉన్నత పాఠశాల వసతి గృహాల్లోని విద్యార్థినులకు దోమతెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కటారు మానస పాల్గొని విద్యార్థినులకు స్వయంగా దోమతెరలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కటారు మానస మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో రాణించి ఉజ్వల భవిష్యత్తును సాధించగలరని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని, చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆమె అన్నారు. ముఖ్యంగా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులు దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, వీటి నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో అవసరమని తెలిపారు. దోమకాటు నుంచి విద్యార్థులను రక్షించేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటూ నివసిస్తున్న విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ప్రతి విద్యార్థిని రాత్రి నిద్రించే సమయంలో తప్పనిసరిగా దోమతెరను వినియోగించాలని, అదేవిధంగా వసతి గృహాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని వైద్య సిబ్బంది సూచనలను పాటించాలని విద్యార్థినులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సాధు శ్రీనివాసులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి సత్యవతి, సీఓఎం వి. సుబ్బారెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు రామకృష్ణ, జయపాల్, వార్డు హెల్త్ సెక్రటరీ పద్మావతి, ఆశా కార్యకర్తలు పిల్లి పుష్పకుమారి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్ పట్టణంలో హోల్‌సేల్, రిటైల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు

ప్రభుత్వ ధరల పట్టికలు ప్రదర్శించాలి..

ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు: అధికారుల హెచ్చరిక



గుంతకల్లు (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : గుంతకల్లు పట్టణంలోని పలు హోల్‌సేల్ మరియు రిటైల్ కిరాణా, బియ్యం దుకాణాలపై పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ (డిప్యూటీ ఎమ్మార్వో) సుబ్బలక్ష్మి మరియు జిల్లా పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు వనగొంది విజయలక్ష్మి సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లోని సరుకుల నిల్వలు, తూకాలు మరియు విక్రయ ధరలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు అధికారులు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బియ్యం విక్రయించే ప్రతి వ్యాపారస్తుడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన రిటైల్ ధరల పట్టికను బ్యానర్ రూపంలో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా షాపు ముందు తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం **BPT**-3291 (సోనా), **BPT**-5204 (సాంబా), ఖచీవీ రకాల బియ్యాన్ని కిలో రూ. 66 చొప్పున, నమీ మరియు **RNR** రకాలను రూ. 76 చొప్పున, జై శ్రీరామ్ రూ. 82 మరియు మీఖ సాధారణ రకాలను రూ. 47 చొప్పున మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వినియోగదారులకు ఖచ్చితమైన తూకంతో పాటు విధిగా కొనుగోలు బిల్లులను అందజేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను దుకాణాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని, వాటి స్థానంలో పర్యావరణ హితమైన సంచులను మాత్రమే వాడాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు మరియు విజిలెన్స్ కమిటీ సభ్యులు హెచ్చరించారు.

పుట్టిన గడ్డకు ఆధ్యాత్మిక వెలుగు.. విజయానంద తీర్థుల రాకతో రాయదుర్గం పులకింత!

సమన్వయ స్ఫూర్తికి రాయదుర్గం ప్రతీక: ఎమ్మెల్యే కాలవ



(తెలుగు కలం) (నవంబర్ 14) : రాయదుర్గం అన్ని సంస్కృతులు, సంప్రదాయాలు సమ్మిళితమై వర్ధిల్లుతున్న అద్భుతమైన ఆధ్యాత్మిక క్షేత్రమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి మైసూరు దత్త పీఠం ఉత్తరాధికారి విజయానంద తీర్థుల స్వామివారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. వైష్ణవం, శైవం, బౌద్ధం, జైనం వంటి విభిన్న మత సంప్రదాయాలకు రాయదుర్గం నిలయంగా ఉందని, అందుకే ఈ ప్రాంతం ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. దేవుడు ఒక్కడే అయినప్పటికీ భక్తులు ఏ రూపంలో ఆరాధించినా వారి భక్తిని స్వీకరించి అనుగ్రహిస్తాడనే విశాలమైన భావనకు రాయదుర్గం ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఈ ప్రాంతంలో బాల్యాన్ని గడిపిన విజయానంద తీర్థుల స్వామి లాంటి మహోన్నత వ్యక్తి మన మధ్యకు రావడం రాయదుర్గం ప్రజలందరి అదృష్టమని, ఇది ఎంతో సంతోషించదగిన విషయమని పేర్కొన్నారు. సాధారణ సంసార జీవితంలో సుఖదుఃఖాలు, కష్టనష్టాలు, అనేక ఒడిదుడుకులు సహజమని, అయితే బాల్యం నుంచే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుని తన జీవితాన్ని ప్రజలకు, సమాజానికి, దైవ సేవకు అంకితం చేయాలనే సంకల్పం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. ఇలాంటి ఆలోచనలు ఎందరికో వచ్చినప్పటికీ, వాటిని ఆచరణలో పెట్టి విజయానంద తీర్థుల స్వామివారిలా ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగేవారు కొందరే ఉంటారని అభిప్రాయపడ్డారు. స్వామివారు మన ప్రాంతానికి రావడం మన జన్మ ధన్యమైనట్లుగా భావిస్తున్నానన్నారు. మన పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రక గాథలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవ సంబంధాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువల గురించి అద్భుతంగా బోధించాయని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణ తరాలు మారుతున్న కొద్దీ మానవ సంబంధాల్లో మార్పులు వస్తున్నాయని, పరస్పర గౌరవభావం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి కోసం మరొకరు జీవించాలనే భావన క్రమంగా కనుమరుగవుతోందని, ఎవరికివారే అన్నట్లుగా సమాజం మారిపోతోందన్నారు. ఆదికవి మహర్షి వాల్మీకి రచించిన రామాయణంలో మానవ సంబంధాలు, కుటుంబ అనుబంధాలు, నైతిక విలువలను ఎలా కాపాడుకోవాలనే అంశాలను అద్భుతంగా విశదీకరించారని గుర్తుచేశారు. అలాంటి మహత్తర గ్రంథాల్లోని సందేశాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. గణపతి సచ్చిదానంద స్వామివారు సంగీత, సాహిత్య రంగాల్లో విశేష ప్రతిభావంతులని, సంగీతం, సాహిత్యం ప్రజలకు చేరువయ్యేందుకు అద్భుతమైన సాధనాలన్నారు. ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో జీవించేలా ప్రేరణ కల్పించేందుకు సంగీతం, సాహిత్యం ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలతో జీవించాలని, ఒకరికొకరు సహకరించుకుంటూ సమన్వయంతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. మైసూరు దత్త పీఠం ఉత్తరాధికారి విజయానంద తీర్థుల స్వామివారి శుభాశీస్సులు రాయదుర్గం ప్రాంత ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ఛైర్మన్ టశీకశాల హనుమంతు,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు.హనుమంత రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్లు మౌనిక, కెడిమి సుమలత తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూఏలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోటీలు..

రాష్ట్ర స్థాయికి 12 మంది ఎంపిక





అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ -- అనంతపురం, ఆన్సెట్ సంయుక్త ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ ఆర్యభట్ట ఆడిటోరియంలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027లో భాగంగా జిల్లా స్థాయి వికసిత్ భారత్ చాలెంజ్ ట్రాక్ పీపీటీ ప్రెజెంటేషన్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఏ. మాలోల, జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, జిల్లా పర్యాటక అధికారి శ్రీ రమణ రెడ్డి, ఆన్సెట్ సీఈఓ శ్రీ ఎన్. రవిశంకర్ రెడ్డి, మేరా యువ భారత్ ప్రతినిధి శ్రీ బిసాతి భరత్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జి. మమత, ఆన్సెట్ మేనేజర్ శ్రీ సి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీ బిసాటి జీవన్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత ఆలోచనలు, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మేరా యువ భారత్ పోర్టల్ ద్వారా నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027 క్విజ్, వ్యాసరచన పోటీలలో అర్హత సాధించిన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన యువతకు తదుపరి దశగా వికసిత్ భారత్ చాలెంజ్ ట్రాక్‌లో భాగంగా ఈ జిల్లా స్థాయి పీపీటీ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 12 మంది యువతను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన యువతకు జనవరిలో దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027 కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభిస్తుందని, అక్కడ దేశ ప్రధానమంత్రి సమక్షంలో వికసిత్ భారత్ లక్ష్య సాధనకు సంబంధించిన తమ వినూత్న ఆలోచనలు, సూచనలను దేశ స్థాయిలో పంచుకునే అరుదైన అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయిలో తమ ఆలోచనలతో దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఏ. మాలోల, జిల్లా పర్యాటక అధికారి శ్రీ రమణ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి. మమత, సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఓ. ప్రణతి, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పి. సత్య సౌమ్య వ్యవహరించారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతకు ప్రశంసా పత్రాలను అందజేయగా, మేరా యువ భారత్ వాలంటీర్లు బి. అంబరీష్, ఐ. సాయి కార్తిక్, బి. రాము, ప్రవీణ్ నాయక్, డి. వినుత, యాసీర్, ఆన్సెట్ సిబ్బంది, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

ఆదివారం 15 - 11 - 2026

జ్ఞాన భాండాగారాలకు పూర్వవైభవం తీసుకురావాలి

59వ జాతీయ గ్రంథాలయ

వారోత్సవాల ప్రారంభ సభలో వక్తల పిలుపు





పెద్దవడుగూరు తెలుగుకలం నవంబర్ 14 : పెద్దవడుగూరు శాఖా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు రామ్మోహన్, హుస్సేన్ అప్ప, వెంకటేశ్వరరెడ్డి, రామసుబ్బయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా తొలుత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రత్యేకంగా గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రామ్మోహన్ మాట్లాడుతూ, నవంబర్ 14న బాలల దినోత్సవంతో పాటు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కావడం ఎంతో విశేషమని పేర్కొన్నారు. నెహ్రూకు చిన్నపిల్లలంటే ఎనలేని ఇష్టమని గుర్తుచేస్తూ, ఆయన జయంతిని మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయుడు హుస్సేనప్ప సూచించారు. చిన్నతనం నుంచే మంచి పుస్తకాలు చదివే అలవాటును అలవర్చుకోవడం ద్వారా అపారమైన విజ్ఞానం సమకూరుతుందని ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యార్థులంతా గ్రంథాలయాన్ని క్రమం తప్పకుండా సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న బాలల పుస్తకాలను చదవాలని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయుడు రామసుబ్బయ్య వెల్లడించారు. ఇందులో భాగంగా నవంబర్ 20న జరిగే ముగింపు కార్యక్రమంలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను గ్రంథాలయాధికారి పి. వెంకటేశ్వర్లు వివరించారు. నవంబర్ 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారుల స్మరణ, 17న కవి సమ్మేళనాలు మరియు సెమినార్లు, 18న చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు, 19న దిశ చట్టంపై అవగాహన కార్యక్రమం, అలాగే నవంబర్ 20న ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాలుపంచుకుని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ప్రారంభ వేడుకల్లో గ్రంథాలయాధికారి పి. వెంకటేశ్వర్లుతో పాటు రాఘవేంద్ర, రాజేశ్వర్‌రెడ్డి, వి. లక్ష్మీనారాయణ, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

శ్రీ వివేకానంద పబ్లిక్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కళ్యాణదుర్గం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థుల ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో భాగంగా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నెహ్రూకు నివాళులర్పిస్తూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, పిల్లల పట్ల ఆయనకున్న అభిమానాన్ని విద్యార్థులకు వివరించారు. చిన్నారుల ఆనందం, వారి సమగ్ర వికాసమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. విద్యార్థుల కోసం పలు ఆటలు, వినోద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. చిన్నారులు ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తమలోని ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చదువుతో పాటు ఆటలు, పాటలు, కళారంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించడంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. సునీత సంగప్ప మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అకడమిక్ డైరెక్టర్లు కె. సంగప్ప, కె. నరసింహాచారి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి. తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యార్థుల ఆనందం, సంతోషమే పాఠశాల అభివృద్ధికి నిజమైన గుర్తింపు అని అన్నారు. పిల్లలు సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కేరింతలు, ఆటపాటలు, నృత్య ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పూర్తిగా సందడిగా మారింది. ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలల దినోత్సవం రోజున విషాదం..

ట్రాక్టర్ పైనుంచి పడి చిన్నారి దుర్మరణం



రాయదుర్గం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : బాలల దినోత్సవం రోజే రాయదుర్గం మండలం వేపరాళ్ల గ్రామ శివారులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ పైనుంచి కిందపడి అక్షర అనే ఐదేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. పొట్టకూటి కోసం ఒంగోలు ప్రాంతం నుంచి వేపరాళ్ల గ్రామ శివారులోని బొగ్గుల బట్టీల్లో పనిచేసేందుకు వలస వచ్చిన ఓ నిరుపేద కూలీ కుటుంబంలో ఈ విషాదం నెలకొంది. శనివారం జరిగిన ఈ దుర్ఘటనలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ పైనుంచి జారిపడిన చిన్నారి అక్షరకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే స్పందించి చిన్నారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న చిన్నారి కళ్లముందే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో బొగ్గుల బట్టీల ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై సురేశ్ ఆసుపత్రికి, ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

ఛాతిలో నొప్పితో కుప్పకూలి ట్రాక్టర్ డ్రైవర్ మృతి



గుత్తి (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన కుమార్ (35) అనే ట్రాక్టర్ డ్రైవర్ శనివారం ఆకస్మికంగా కుప్పకూలి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. శనివారం కుమార్‌కు అకస్మాత్తుగా ఛాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై అతడిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, కోలుకున్నాడని భావించి కుటుంబ సభ్యులు అతడిని తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. అయితే ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే కుమార్ మరోసారి తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలి కింద పడిపోయాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబీకులు అతడిని హుటాహుటిన తిరిగి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న కుమార్ ఆకస్మిక మరణంతో అతని భార్య, పిల్లలు మరియు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో బసినేపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అనంతపురంలో విషాదం..

కళాశాల భవనంపై నుంచి పడిన విద్యార్థిని మృతి



అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : అనంతపురం నగరంలోని కేఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం రెండో అంతస్తు నుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన డిగ్రీ విద్యార్థిని వసంత చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషాద ఘటన అనంతపురం జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. నార్పల మండలం బి. పప్పూరు గ్రామానికి చెందిన వసంత అనంతపురంలోని కేఎస్ఎన్ కళాశాలలో బీఏ (హిస్టరీ) ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మంగళవారం ఉదయం కళాశాల భవనం రెండో అంతస్తు నుంచి ఆమె ఒక్కసారిగా కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో వసంత తల, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు వెంటనే స్పందించి ఆమెను అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ?అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తొలుత అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించి వెంటిలేటర్‌పై అత్యవసర చికిత్స అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వసంతను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ స్వరూప తదితరులు పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయితే, ఆమె పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ శుక్రవారం రాత్రి వసంత తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వసంత మరణవార్త తెలియగానే ఆమె స్వగ్రామమైన నార్పల మండలం బి. పప్పూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉన్నత చదువులు చదివి ప్రయోజకురాలవుతుందనుకున్న కుమార్తె విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మరోవైపు, వసంత ప్రమాదవశాత్తు కాలుజారి లేదా కళ్లు తిరిగి కిందపడిందా, లేక ఈ ఘటన వెనుక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎమ్మెస్ఎస్ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా

గుంతకల్ పద్మ ఏకగ్రీవ ఎన్నిక



అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : ఎం.ఎస్.ఎస్.ఎస్ అనంతపురం జిల్లా నూతన మహిళా అధ్యక్షురాలిగా గుంతకల్ పట్టణానికి చెందిన పద్మ ఎన్నికయ్యారు. అనంతపురం నగరంలోని ఎం.ఎస్.ఎస్.ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మన్నల సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో సంఘం నాయకులు మరియు సభ్యుల సమక్షంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సాకే రామతీర్థ మాట్లాడుతూ, రాష్ట్రంలో రోజురోజుకూ మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో మరియు బాధితులకు తక్షణ న్యాయం అందించడంలో ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన కేసులను వేగంగా విచారించి, దోషులకు కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సాకే రామతీర్థ డిమాండ్ చేశారు. నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన గుంతకల్ పద్మ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సాకే రామతీర్థకు, జిల్లా అధ్యక్షులు మన్నల సుబ్రమణ్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల మహిళల రక్షణకు, వారి హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద మహిళకు అందేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎస్.ఎస్ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల నాయకులు మరియు మహిళా విభాగం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షురాలు పద్మకు అభినందనలు తెలిపారు.

అనంతపురం బళ్లారి 42వ జాతీయ రహదారిపై

ఘోర రోడ్డు ప్రమాదం.. విద్యార్థి దుర్మరణం



ఉరవకొండ (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : అనంతపురం బళ్లారి 42వ జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మూడు ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఈ విషాదకర ఘటన సంభవించింది. వివరాల్లోకి వెళితే, 42వ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న రెండు బైకులు మొదట ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద ధాటికి వాహనాలపై ఉన్నవారు ఒక్కసారిగా రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. వారు తేరుకునేలోపే వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో బైక్, రోడ్డుపై పడి ఉన్న వారిని బలంగా ఢీకొట్టింది. వరుసగా జరిగిన ఈ ప్రమాదంలో మూడు బైకులపై ప్రయాణిస్తున్న మొత్తం ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే స్పందించి రహదారిపై రక్తపు మడుగులో పడి ఉన్న క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తీవ్రంగా గాయపడిన ఈశ్వర్ (16) అనే విద్యార్థి పరిస్థితి విషమించి మృతి చెందాడు. మిగిలిన ఆరుగురి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉండటంతో, మెరుగైన వైద్య సేవల నిమిత్తం వైద్యుల సూచన మేరకు వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. చేతికందివచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈశ్వర్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

బియ్యం దుకాణాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

ఏడు దుకాణాలపై కేసులు.. రూ.75 వేల జరిమానా



యాడికి నవంబర్ 14 తెలుగుకలం : వినియోగదారులకు నిబంధనల ప్రకారం బియ్యం విక్రయిం చాల్సిన దుకాణదారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న సమాచారంతో తూనికలు, కొలతల శాఖ అధికారులు రంగంలోకి దిగారు. శనివారం యాడికి మండల కేంద్రంలో అధికారి శంకర్ నేతృత్వంలో పలు బియ్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో బియ్యం విక్రయ ధరలను పరిశీలించిన అధికారులు కిలో బియ్యం రూ.66కు మించి విక్రయించరాదని వ్యాపారులకు స్పష్టం చేశారు. నిబం ధనలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న ఏడు దుకాణాలపై కేసులు నమోదు చేసి, రూ.75 వేల జరిమానా విధించారు. వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తూనికలు,కొలత ల శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలతో స్థానిక వ్యాపారుల్లో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. తనిఖీల ప్రభావంతో కొందరు దుకాణదారులు సాయంత్రం వరకు తమ దుకాణాలను మూసివేశారు. ప్రజలకు న్యాయమైన ధరలకు నిత్యావసర సరుకులు అందేలా నిరంతరం తనిఖీలు చేపడతామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎస్టీవో సురేష్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్

కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు



ధర్మవరం (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పురస్కరించుకుని అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు, కేంద్రాల పరిసర ప్రాంతాలపై నిరంతర పోలీస్ నిఘా ఉంచినట్లు ఎస్పీ వెల్లడించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా ఆయా ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు వివరించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కార్యక్రమాలు సజావుగా జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా



కనిగిరి (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా కనిగిరి సర్కిల్ పరిధిలోని పీసీపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అలవలపాడు, పెదచెర్లపల్లి గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి, అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత ప్రశాంతంగా, సజావుగా జరిగేలా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరియు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఎం. సుబ్రహ్మణ్యం, పీసీపల్లి ఎస్ఐ బి. నరసింహారావు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బద్వేల్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల

నామినేషన్ల వేళ కట్టుదిట్టమైన భద్రత

నియోజకవర్గ వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, 163 బీఎన్ఎస్ఎస్ అమలు



బద్వేల్ (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మైదుకూరు డివిజనల్ పోలీసు అధికారి (డీఎస్పీ) రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రేపటి నుంచి మూడు రోజుల పాటు గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా '30 పోలీస్ యాక్ట్'తో పాటు '163 బీఎన్ఎస్ఎస్' నిబంధనలు పూర్తిస్థాయిలో అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలోనూ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం పూర్తిగా నిషేధమని, ఆదేశాలను ఉల్లంఘించి గుమిగూడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులను ఎవరైనా అడ్డుకోవడం గానీ, ఇబ్బందులకు గురిచేయడం గానీ చేస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై తక్షణమే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. నామినేషన్ వేయాలనుకునే ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ నామినేషన్లు దాఖలు చేసుకునేలా పూర్తి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నామినేషన్ కేంద్రాల వద్ద మరియు నియోజకవర్గ వ్యాప్తంగా రూరల్, అర్బన్ సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో అభ్యర్థులకు పటిష్టమైన రక్షణ కల్పించబడుతుందని డీఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నియోజకవర్గ ప్రజలకు, రాజకీయ పార్టీల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో చిక్కేపల్లి గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్





యాడికి (తెలుగు కలం) (నవంబర్ 14) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యాడికి యుపిఎస్ సీఐ శ్రీనివాసులు శనివారం యాడికి మండల పరిధిలోని చిక్కే పల్లి గ్రామంలోని ప్రధాన వీధులు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుకోవాలని,ఎన్నికల నిబంధన లను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిం చినా,గొడవలకు పాల్పడినా పోలీసులకు సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ శ్రీనివాసులు కోరారు. కోరారు.

ఐదు దశాబ్దాల ఆధ్యాత్మిక ప్రస్థానానికి స్వర్ణోత్సవ వేడుకలు





యాడికి నవంబర్ 14 తెలుగుకలం : యాడికి మండల కేంద్రంలోని కొండపై వెలసిన శ్రీ విజయాంబిక సమేత భైరవలింగేశ్వర స్వామి వారి ఆలయంలో 50వ వార్షికోత్సవ స్వర్ణోత్సవ మహోత్సవాలు శనివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలలో ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 10.20 నుంచి 10.45 గంటల మధ్య పవిత్ర ముహూర్తంలో మహాసంప్రోక్షణ, మహాకుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.. ఈ సంద

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 15 - 11 - 2026

గుమ్మనూరు ఈశ్వర్ వ్యాఖ్యలపై నైరుతి రెడ్డి ఆగ్రహం

రాజకీయ విమర్శలు చేసేముందు వాస్తవాలు తెలుసుకోవాలి

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు



గుంతకల్లు నవంబర్ 14 తెలుగు కలం :- రాజకీయంగా విమర్శలు చేసే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి గుమ్మనూరు ఈశ్వర్‌కు సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార వ్యాఖ్యలు చేయడం సరికాదని, మీడియా సమావేశాల్లో చెప్పే ప్రతి మాటకు వాస్తవాలు ఆధారంగా ఉండాలని హితవు పలికారు.గుంతకల్లులోని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై. వెంకటరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల గుత్తిలో గుమ్మనూరు ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన రాజకీయ పరిణామాలు, ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ఘటనలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని అన్నారు.గుత్తి మున్సిపల్ ఎన్నికలతోపాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్నాయని వైసీపీ ఆరోపిస్తున్న దౌర్జన్యాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందని పేర్కొన్నారు. అలాంటి అంశాలను విస్మరించి ఇప్పుడు కొత్తగా వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేయడం తగదని విమర్శించారు.ఎన్నికల సమయంలో రాష్ట్రంలో సంపద సృష్టించి అభివృద్ధి చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీల అమలుపై అధికార పార్టీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని నైరుతి రెడ్డి డిమాండ్ చేశారు. సంపద సృష్టి గురించి మాట్లాడుతున్న నాయకులు ముందుగా తమ పాలనలో ఇచ్చిన హామీల పురోగతిని వివరించాలని అన్నారు.గుత్తి మున్సిపల్ ఎన్నికల సమయంలో రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వరకు వసూళ్లు జరిగాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంపై సంబంధిత నాయకులు ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు స్వాగతం ఉన్నప్పటికీ, వ్యక్తిగత ఆరోపణలు, అసత్య ప్రచారాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ వ్యవహరించకూడదని సూచించారు. ప్రజల సమస్యలపై మాట్లాడకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు.వైసీపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్నాయని ఆరోపిస్తున్న దాడులు, దౌర్జన్యాలకు సంబంధించిన వివరాలు, ఆధారాలను సేకరిస్తున్నామని, వాటిని తగిన సమయంలో ప్రజల ముందుంచుతామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ రాజకీయ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని నైరుతి రెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో 39వ వార్డు కౌన్సిలర్ పవన్, రాము, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జింకల రామాంజనేయులు, మైనార్టీ నాయకులు నూర్ నిజామి, ఫ్లయింగ్ మాబు, బాబురావు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై అదుపుతప్పి గుజిరీ ఆటో

బోల్తా ఇద్దరికి స్వల్ప గాయాలు



పెనుకొండ (తెలుగు కలం) (నవంబర్ 14) : ప్రతినిధి : పెనుకొండ మండల పరిధిలోని హరిపురం సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం, గుజిరీ సామాగ్రి లోడుతో రహదారిపై వెళ్తున్న ఒక ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఆటోలో పరిమితికి మించి బరువు ఉండటం లేదా వాహనం వేగంగా వెళ్లడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు మరియు రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన ఆటో కింద చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసి, వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్యులు వారికి చికిత్స అందిస్తుండగా, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం ఏర్పడగా, స్థానికులు వాహనాన్ని పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

దసరాకే కాదు దీపావళి తర్వాతా బతుకమ్మ వేడుకలు ఆ ఊరిలో 200 ఏళ్లుగా ప్రత్యేక ఆచారం

దసరా తర్వాత బతుకమ్మ వేడుకలు ఎక్కడైనా చూశారా హనుమకొండ జిల్లాలోని ఓ గ్రామంలో దీపావళి తర్వాత పూల పండుగ చేసుకునే ఆచారం 200 ఏళ్లుగా కొనసాగుతోంది.దసరా వేళ బతుకమ్మ పాటలతో మారుమోగే తెలంగాణలో దీపావళి తర్వాత కూడా పూల పండుగ జరిగే ఊరు ఉందంటే ఆశ్చర్యమే. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేటలో నేతకాని సామాజికవర్గం దాదాపు 200 ఏళ్లుగా ఈ ప్రత్యేక వేడుకను కొనసాగిస్తోంది. దసరా సమయంలో అందరితో కలిసి బతుకమ్మ చేసుకునే ఈ గ్రామస్థులు, దీపావళి తర్వాత మరోసారి మరో 3 రోజుల పాటు ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ వేడుకల్లో జోడెద్ల ప్రతిమల పూజ, ఊరేగింపు, బతుకమ్మ సంబురాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. తరాలు మారినా తమ పూర్వీకుల ఆచారం కొనసాగిస్తున్న ఈ గ్రామం ప్రత్యేకంగా నిలుస్తోంది.

దీపావళితో ఉత్సవాలకు శ్రీకారం

దీపావళి రోజున ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. తొలిరోజు పురుషులు మాత్రమే గ్రామ చెరువు నుంచి మట్టిని సేకరిస్తారు. ఆ మట్టితో జోడెద్ల ప్రతిమలు తయారు చేసి, రంగులు అద్ది అందంగా అలంకరిస్తారు. సాయంత్రం కేదారేశ్వర స్వామి వ్రతం నిర్వహిస్తారు. అనంతరం ప్రతిమలను ప్రత్యేక గదిలో ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. ఈ ఆచారం వెనక పాడిపంటలు, కుటుంబ సౌభాగ్యం కలగాలన్న ఆకాంక్ష ఉందని గ్రామస్థులు చెబుతున్నారు.

జోడెద్ల ప్రతిమలకు ఊరేగింపు

రెండో రోజు ప్రతిమలను ఊరేగింపుగా స్థానిక చెరువు వద్దకు తీసుకెళ్తారు. భక్తి పాటలు, కోలాటాల నడుమ సాగిన ప్రదర్శన తర్వాత వాటిని నీటిలో నిమజ్జనం చేస్తారు. వ్యవసాయ జీవనంలో ఎడ్లకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తు చేసేలా ఈ పూజలు కొనసాగుతాయి. మూడో రోజు మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేస్తారు.

బతుకమ్మ ప్రదర్శనలో పురుషులు

సాయంత్రం పాటలు పాడుతూ, ఆటలాడుతూ ఊరేగింపుగా చెరువు గట్టుకు చేరుకుంటారు. ఇక్కడ మరో ప్రత్యేకత కనిపిస్తుంది. మహిళలతో పాటు పురుషులు కూడా బతుకమ్మలను తలపై మోస్తూ ప్రదర్శనలో పాల్గొంటారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి, ఇళ్లకు చేరుకుంటారు. చివరకు ప్రతంతో ఉత్సవాలు ముగుస్తాయి.

సీతంపేటలో దీపావళి బతుకమ్మ వేడుకలు

"దీపావళి నోములు, బతుకమ్మ, ఎడ్లు మాకు పూర్వీకులు ఇచ్చిన సంప్రదాయం. ఈ ఉత్సవాలు 3 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తాం. మొదటి రోజు పోచమ్మ బోనం తీస్తాం. రెండో రోజు చెరువులో మట్టి తీసుకువచ్చి ఎడ్ల ప్రమిదలు తయారు చేస్తాం. మూడో రోజు అడవికి వెళ్లి బంతి పూలు తీసుకొచ్చి బతుకమ్మ ఆడి అనంతరం నిమజ్జనం చేస్తాం. నోములతో పాటు బతుకమ్మ జరుపుకోవడం మాకు చాలా సంతోషాన్నిస్తుంది. - గ్రామస్థులు

తరాలను కలిపే సంప్రదాయం

ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన నేతకాని



కుటుంబాలు ఈ వేడుక కోసం స్వగ్రామానికి చేరుకుంటాయి. బంధుమిత్రులతో కలిసి పాల్గొని పూర్వీకుల ఆచారాన్ని కొనసాగిస్తాయి. కరోనా సమయంలోనూ ఉత్సవాలు నిర్వహించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఆధునిక జీవన శైలి పెరుగుతున్నా, సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో ఈ వేడుకను కొనసాగిస్తున్నామంటున్నారు. ఏడాదికి రెండుసార్లు బతుకమ్మ జరుపుకునే ఈ గ్రామంలో దీపావళి తర్వాతి సంబురాలు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయి.రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో బతుకమ్మ దసరాకు ముందు ముగుస్తుంది. కానీ సీతంపేటలో మాత్రం దీపావళి తర్వాతా పూల సంబురాలు మొదలవడంతో ప్రత్యేక గుర్తింపుగా మారింది. ఒకే వేడుకలో మట్టి ప్రతిమల పూజ, జోడెద్ల ఊరేగింపు, బతుకమ్మ ఆటపాటలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. పురుషులు, మహిళలు కలిసి పాల్గొనడం వల్ల కుటుంబాల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇదే ఈ వేడుక ప్రత్యేకత అని వివరిస్తున్నారు.

ప్రమాణస్వీకారానికి ముందే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి....

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి రంగంలోకి దిగిన 12వ వార్డు కౌన్సిలర్ రాయల్ వెంకటేష్...!

రాజేంద్రనగర్ కాలనీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు.. స్వయంగా పర్యవేక్షించిన కౌన్సిలర్





గుంతకల్లు నవంబర్ 14 తెలుగు కలం :- 12వ వార్డు పరిధిలోని రాజేంద్రనగర్ కాలనీ, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆర్చి -- పాత గుత్తి రోడ్డు ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన 12వ వార్డు కౌన్సిలర్ రాయల్ వెంకటేష్ ప్రత్యేక చొరవ చూపించారు.ఈ ప్రాంతంలోని రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు కాలువలపై మట్టి కుప్పలు పేరుకుపోవడంతో తరచూ కాలువలు పూడిపోవడం, మురుగునీరు నిలిచిపోవడం, డ్రైనేజీ బ్లాకేజీలు, ఓవర్‌ఫ్లో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను గుర్తించిన కౌన్సిలర్ రాయల్ వెంకటేష్ తక్షణమే స్పందించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టారు. ఉదయం నుంచే మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పాటు జేసీబీ వాహనాలను రంగంలోకి దించి, మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడిక, మట్టి కుప్పలు, పిచ్చి మొక్కలను తొలగించే పనులను ప్రారంభించారు. ఈ పనులను కౌన్సిలర్ రాయల్ వెంకటేష్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ, పారిశుధ్య పనులు సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.తమ వార్డులో మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున పారిశుధ్య పనులు చేపట్టడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆసక్తిగా పనులను గమనించారు. ముఖ్యంగా ఇంకా అధికారికంగా ప్రమాణస్వీకారం చేయకముందే ప్రజా సమస్యలపై స్పందిస్తూ, వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు కౌన్సిలర్ రాయల్ వెంకటేష్ చూపుతున్న చొరవ, అంకితభావాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయల్ వెంకటేష్‌తో పాటు వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉపేంద్ర, విజయ్, నరేంద్ర, కేథర్, హంపి, కంబగిరి రాము, ముష్కిన్ తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా.. పదవీ బాధ్యతలు చేపట్టకముందే కార్యాచరణ ప్రారంభించిన రాయల్ వెంకటేష్‌పై స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ భారీ బైక్ ర్యాలీ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్‌లో గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలుచోట్ల సైబరాబాద్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.ఈరోజు గిగ్ వర్కర్లు నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీ నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శిల్పకళా వేదిక నుంచి జయభేరి గ్రౌండ్స్ వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఆయా మార్గాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ నియంత్రణలు ఉంటాయని పోలీసులు వెల్లడించారు.

ఈ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సైబర్ టవర్స్ నుంచి హైటెక్స్ మెటల్ చార్మినార్ మీదుగా హెచ్‌ఐసీసీ, నోవాటెల్ వరకు ఆంక్షలు కొండాపూర్, కొత్తగూడకు వెళ్లే వాహనాలను శిల్పారామం - వసంత సిటీ రోడ్ మీదుగా మల్లింపు బొటానికల్ గార్డెన్‌కు వెళ్లే వాహనాలను ఐకియా రోటరీ - మీనాక్షి - రోలింగ్ హిల్స్ మీదుగా మల్లింపు కొత్తగూడ నుంచి సైబర్ టవర్స్‌కు



వెళ్లే వాహనాలను రాడిసన్ - ఏఐజీ - ఐకియా రోటరీ మీదుగా మల్లింపు టెక్ మహీంద్రా నుంచి మెటల్ చార్మినార్ వైపు వచ్చే వాహనాలను సీఐఐ జంక్షన్ వద్ద మల్లింపు ఆంక్షల సమయంలో భారీ వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధం వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

రాహుల్-సీఎం బిజీ బిజీ

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వీరిద్దరూ అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే తెలంగాణలోని గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు భారత్ సమ్మిట్‌లో భాగంగా లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రతినిధులతో భేటీ కానున్నారు.

శిల్పారామం నుంచి జయభేరి గ్రౌండ్స్ వరకు ర్యాలీ

ఉదయం 9.45 గంటలకు అమెరికా, ఐరోపా దేశాల ప్రతినిధులతో మరో సమావేశంలో పాల్గొంటారు. తర్వాత ఉదయం 10.30 గంటలకు హైటెక్ సిటీలోని శిల్పారామం నుంచి జయభేరి గ్రౌండ్స్ వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో వారు పాల్గొంటారు. అక్కడ ఉదయం 11 గంటలకు తెలంగాణలోని గిగ్‌వర్కర్ల కోసం సామాజిక భద్రత, సంక్షేమ పథకాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు, హెచ్‌ఐసీసీలో జరగనున్న భారత్ సమ్మిట్ ముగింపు సభకు హాజరవుతారు.

పాకల తీరానికి కొట్టుకొచ్చిన బోటు అసలు ఎక్కడి నుంచి వచ్చింది

ప్రకాశం జిల్లాలోని పాకల సముద్ర తీరానికి ఓ బోటు కొట్టుకొ చ్చింది. తీరానికి చేరిన బోటులో ఎవరూ లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందిం చారు.ప్రకాశం జిల్లా సింగరాయ కొండ మండలం పాకల సముద్ర తీరానికి శనివారం ఉదయం ఓ బోటు కొట్టుకొచ్చింది. తీరానికి చేరిన బోటు రెండు ముక్కలుగా విడిపోయింది. అయితే బోటులో ఎవరూ లేకపోవడంతో స్థానిక మత్స్యకారులు పోలీసులకు సమాచారం అందించారు.బోటులో చేపల వలలు గానీ, ఇతర సామగ్రి గానీ కనిపించలేదు. ఇటీవల సంభవించిన తుపాను సమయంలో సముద్రంలోకి కొట్టుకుపోయిన బోట్లలో ఇది ఒకటి అయి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బోటును పరిశీలించారు. ఈ బోటు తూర్పుగోదావరి జిల్లాకు చెందినదై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే బోటు ఎవరిది ఎక్కడి నుంచి ఇది కొట్టుకొచ్చింది అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. బోటు మూలాలు, యజమాని వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

నేటి నుంచి అమల్లోకి గిగ్ వర్కర్ల చట్టం 6 లక్షల మందికి ప్రభుత్వ భరోసా

తెలంగాణలో గిగ్ కార్మికుల చట్టం నేటి నుంచి అమల్లోకి రానుంది. దీని ద్వారా గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు చట్టపరమైన గుర్తింపు, సామాజిక భద్రత లభించనుంది.గిగ్ కార్మికుల చట్టం నేడు అమల్లోకి రానుంది. ఇప్పటికే చట్టం రూపొందించడంతో పాటు విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయగా, రాహుల్‌గాంధీ విడుదల చేయనున్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని సర్కారు ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా జీవిత, ప్రమాద బీమాతో పాటు ఇతర సామాజిక పథకాలను ప్రభుత్వం అందించనుంది.

గిగ్ వర్కర్ల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ నిర్ణయం

రాష్ట్రంలోని సుమారు 6 లక్షల మంది గిగ్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీరి సామాజిక భద్రత కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయనుంది. ఈ నిధి ద్వారా కార్మికులకు జీవిత బీమా, ప్రమాద, వైకల్య బీమాలతో పాటు ఆరోగ్య, మెటర్నిటీ ప్రయోజనాలు, వృద్ధాప్య భద్రత కల్పించనుంది. ఈ చట్టం అమలులో భాగంగా అగ్రిగేటర్లు, ప్లాట్‌ఫాం సంస్థలకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రతి కార్మికుడికి ఒక ప్రత్యేక ఐడీ నంబర్

సంస్థలు 45 రోజుల్లోగా బోర్డు వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. తమ వద్ద పని చేసే కార్మికుల వివరాలను సమర్పించడంతో పాటు, ప్రతి 3 నెలలకోసారి అప్‌డేట్ చేయాలి. కార్మికులు కూడా ఆన్‌లైన్‌లో లేదా మీ సేవా కేంద్రాల ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చు. నమోదైన ప్రతి కార్మికుడికి ఒక ప్రత్యేక ఐడీ నంబర్ కేటాయిస్తారు. దీని ద్వారా బోర్డు డ్యాష్‌బోర్డులో తమ చెల్లింపులు, సంక్షేమ నిధి జమ, పథకాల అర్హత వివరాలను ఎప్పటికప్పుడు చూసుకోవచ్చు. వేతనాల చెల్లింపుల్లో పారదర్శకతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది.

గిగ్ వర్కర్ల చట్టంలోని ప్రధాన అంశాలు ఇవే

గిగ్ వర్కర్ల చట్టం ప్రకారం కార్మికుడికి ఇచ్చే గౌరవ వేతనంలో 2 శాతాన్ని సంక్షేమ నిధి కింద బోర్డుకు జమ చేయాలి.ఈ భారాన్ని పూర్తిగా ప్లాట్‌ఫాం సంస్థలే భరించాలి.నిర్ణీత గడువులోగా లేదా గడువు ముగిసిన 10 రోజుల్లోగా వేతనాన్ని ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాలోనే జమ చేయాలి.వేతనం, ఇన్సెంటివ్స్, మినహాయింపుల వివరాలను సులభంగా అర్థమయ్యే భాషలో డిజిటల్ స్టేట్‌మెంట్ రూపంలో అందించాలి.సంస్థలు ఇష్టానుసారం ఒప్పంద నియమావళిని మార్చడానికి వీల్లేదు.ఏవైనా మార్పులు చేయాలంటే 14 రోజుల ముందే నోటీస్ ఇవ్వాలి.సరైన కారణాలు చూపకుండా కార్మికుడిని తొలగించరాదు. తొలగించాల్సి వస్తే 7 రోజుల ముందు నోటీస్ ఇవ్వాలి.విచారణ పూర్తయిన 7 రోజుల్లోగా తుది నిర్ణయం ప్రకటించాలి.నేరాలు, వేధింపులు, దాడులకు



పాల్పడితే మాత్రం ఎలాంటి నోటీసు లేకుండానే తక్షణమే తొలగించే అధికారం సంస్థలకు ఉంటుంది. 100 మందికి పైగా కార్మికులు ఉన్న ప్రతి సంస్థ అంతర్గత వివాదాల పరిష్కార కమిటీని నియమించుకోవాలి.బోర్డు తరఫున ఫిర్యాదుల పరిష్కార అధికారి ఉంటారు. అధికారి తీర్పుపై అభ్యంతరం ఉంటే డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారికి అప్పీలు చేసుకునే వెసులుబాటు కల్పించారు.నిబంధనలను ఉల్లంఘించినా, సంక్షేమ నిధికి చెల్లింపులు చేయడంలో విఫలమైనా ప్లాట్‌ఫాం సంస్థలపై భారీ జరిమానాలు విధిస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.ప్రభుత్వం రూపొందించిన చట్టం, ఖరారు చేసిన విధివిధానాలు రాహుల్ గాంధీ చేతుల మీదుగా ప్రారంభించిన అనంతరం అమల్లోకి రానున్నాయి.

నిబంధనలు పాటించని బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాల్సిందే : హైకోర్టు

నిబంధనలు పాటించని బీఈడీ కళాశాలలపై చర్యలకు తీసుకు నేందుకు హైకోర్టు ఆదేశం ఇచ్చింది. ఉన్నత విద్యాశాఖ, జాతీయ ఉపాధ్యాయ విద్యామండలికి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కడప జిల్లాలోని యోగి వేమన, ప్రకాశం జిల్లాలోని ఆంధ్ర కేసరి, కర్నూలు జిల్లాలోని రాయలసీమ యూనివ ర్సిటీల పరిధిలో నిబంధనలను ఉల్లంఘించిన ప్రైవేట్ బీఈడీ కళాశాలలను నిర్వహిస్తున్నారని, వాటిపై చర్యలకు ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిల్ పై శుక్రవారం హైకోర్టు విచారణ జరిపింది. పిటిషనర్లు సమర్పించిన వినతులను పరిగణనలోకి తీసుకొని సంబంధిత కళాశాలల్లో ఏమైనా ఉల్లంఘనలను గుర్తిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యాశాఖ, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి, యూనివర్సిటీ అధికారులను ఆదేశించింది.చర్యలు తీసుకునే ముందు బీఈడీ కళాశాలల యాజమాన్యాల వాదనలు వినాలని అధికారులకు స్పష్టంచేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. అర్హత కలిగిన బోధన సిబ్బంది, కనీస మౌలిక సదుపాయాలు లేకుండా యోగి వేమన, ఆంధ్ర కేసరి, రాయలసీమ యూనివర్సిటీల పరిధిలోని పలు ప్రైవేటు బీఈడీ కళాశాలలను నిర్వహిస్తున్నారని, వాటిపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ యోగి వేమన వర్సిటీలో పరిశోధక విద్యార్థులు అమృత్ కుమార్, భరత్ సింహా హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఉల్లంఘనలకు పాల్పడిన కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని వినతులిచ్చినా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. పిటిషనర్లు సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం తనిఖీలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

మహిళలకు ఆర్టీసీ మరో వరం.. నెలవారీ పాస్‌పై 50 శాతం డిస్కౌంట్!

టీజీఎస్ ఆర్టీసీ నెలవారీ పాస్‌లపై కొత్త రాయితీలు మహిళలకు మెట్రో, డీలక్స్ బస్సు పాస్‌లపై భారీ

డిస్కౌంట్ 15 రోజులకే నెల పాస్ పొందే సరికొత్త అవకాశం టోల్ చార్జీల తగ్గింపుతో తగ్గనున్న

పాస్‌ల ధరలు సిటీ పాస్ ఉన్నవారికి ఆదివారాల్లో ఉచిత ప్రయాణం

టీజీఎస్ ఆర్టీసీ ప్రయా ణికులకు శుభవార్త చెప్పింది. బస్సు ప్రయా ణాన్ని మరింత ఆదాగా, సౌకర్యంగా మార్చే లక్ష్యంతో నెలవారీ సీజన్ టికెట్ల (ఎంఎస్‌టీ)పై పలు కొత్త రాయితీలు, సదుపా యాలను ప్రకటి ంచింది. సవరించిన ఈ నిబం ధనలు శనివారం నుంచే రాష్ట్రవ్యా ప్తంగా అమల్లోకి రానున్నట్లు స్పష్టం చేసింది.మహిళా ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నప్పటికీ..

రాప్తాడు దాడి నిందితుడు హేమంత్ ఆరోగ్యం విషమం... కర్నూలుకు తరలింపు

పల్మనరీ ఎంబాలిజం కారణంగా ఊపిరితిత్తుల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారణ

అనంతపురం ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవని వైద్యుల సూచన

పోలీసుల కాల్పుల్లో గాయపడి కాలు కోల్పోయిన హేమంత్

అనంతపురం జిల్లా రాప్తాడు పాఠశాలలో విద్యార్థినిపై చైన్‌సాతో దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్ ఆరోగ్య పరిస్థితి విషమించింది. పల్మనరీ ఎంబాలిజం సమస్య తలెత్తడంతో అతడిని శుక్రవారం రాత్రి అనంతపురం నుంచి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి (జీజీహెచ్) తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు.గత 13 రోజులుగా రిమాండ్ ఖైదీగా అనంతపురం జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న హేమంత్ ఊపిరితిత్తుల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టినట్లు సీటీ స్కాన్‌లో నిర్ధారణ అయింది. ఈ రక్తపు గడ్డలు గుండె, మెదడు లేదా ఊపిరితిత్తులకు చేరితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు కోర్టుకు విన్నవించారు. ఇందుకు అవసరమైన అధునాతన వైద్య సదుపాయాలు, హార్ట్-లంగ్ మెషీన్ వంటి వసతులు అనంతపురం ఆసుపత్రిలో లేకపోవడంతో, మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించాలని సూచించారు.కోర్టు అనుమతి లభించిన అనంతరం, సుమారు 10 మంది సిబ్బందితో కూడిన భారీ భద్రత మధ్య ప్రత్యేక అంబులెన్స్‌లో



హేమంత్‌

భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!







ప్రస్తుత పోటీ ప్రపంచంలొ పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభవన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభవన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయటభారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హోటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట.సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.



మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూఎ×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?
ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తె లుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?
నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
ఆదివారం 15 - 11 - 2026

బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్.. గోవాకు వందే భారత్ రైలు..!



బెంగళూరు-గోవా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ శుక్రవార ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం డీకే శివకుమార్ కలిసి ప్రారంభించారు. బెంగళూరు, మంగళూరు, మార్గావ్ (గోవా) నగరాల మధ్య ఈ రైలు కనెక్టివిటీని పెంచనుంది. ఈ కొత్త వందే భారత్ సర్వీసు విద్యుదీకరించిన మార్గంలో నడుస్తుంది. దీనివల్ల డీజిల్ ఇంధనంపై ఆధారపడటం తగ్గుతుంది. బెంగళూరు, తీరప్రాంత కర్ణాటక, గోవా మధ్య రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి ఈ కొత్త యశ్వంతపూర్-మడ్గావ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టారు. ఈ రైలు హసన్, సకలేశ్‌పుర, సుబ్రహ్మణ్య రోడ్, మంగళూరు, ఉడిపి, కుందాపుర, మురుడేశ్వర, గోకర్ణ, కార్వార్ వంటి పలు కీలక స్టేషన్లకు నేరుగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుంది. నవంబర్ 13న రెండు ప్రత్యేక ప్రారంభ సర్వీసులు నడిచిన తర్వాత నవంబర్ 15 నుంచి ఈ రైలు సాధారణ ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని నైరుతి రైల్వే పేర్కొంది. నైరుతి రైల్వే నవంబర్ 15, 2026 నుండి యశ్వంతపూర్-మడ్గావ్-యశ్వంతపూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైలు నంబర్ 26655 యశ్వంతపూర్ జంక్షన్ నుంచి ఉదయం 7:35 గంటలకు బయల్దేరుతుంది. రాత్రి 8:55 గంటలకు మడ్గావ్ చేరుకుంటుంది. ఈ రైలు శ్రావణ బెళగొళకు ఉదయం 9:03 గంటలకు చేరుకుంటుంది. హసన్ కు ఉదయం 9:38, సకలేశ్‌పురకు ఉదయం 10:20, సుబ్రహ్మణ్య రోడ్ కు మధ్యాహ్నం 12:40, కబాకపుత్తూరుకు మధ్యాహ్నం 1:25, మంగళూరు జంక్షన్ కు మధ్యాహ్నం 3:05, ఉడిపికి సాయంత్రం 4:20, కుందాపురకు సాయంత్రం 4:38, మూకాంబికా రోడ్ బైందూరుకు సాయంత్రం 5:20, మురుడేశ్వరకు సాయంత్రం 6:00, గోకర్ణ రోడ్ కు సాయంత్రం 7:00, కార్వార్ సాయంత్రం 7:45 గంటలకు చేరుకుంటుంది. డిపాజిట్ తిరిగివ్వని బెంగళూరు ఓనర్‌కు కోర్టు షాక్.. 80 వేల డిపాజిట్‌ను 9% వడ్డీతో సహా చెల్లించాలని ఆదేశాలు.. ఈ రైలు వారంలో ఆరు రోజులు (బుధవారం మినహా) నడుస్తుంది. మొత్తం ప్రయాణ సమయం 13 గంటల 20 నిమిషాలు ఉంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 26656 మడ్గావ్ నుంచి ఉదయం 8:20 గంటలకు బయల్దేరుతుంది. రాత్రి 9:15 గంటలకు యశ్వంతపూర్ జంక్షన్‌కు చేరుకుంటుంది. ఈ రైలు కార్వార్ కు ఉదయం 9:03, గోకర్ణ రోడ్ కు ఉదయం 9:48, మురుడేశ్వర్ కు ఉదయం 11:00, మూకాంబికా రోడ్ బైందూర్ కు ఉదయం 11:20, కుందాపురకు ఉదయం 11:48, ఉడిపికి మధ్యాహ్నం 12:18, మంగళూరు జంక్షన్ కు మధ్యాహ్నం 1:50, కబాకపుత్తూరు కు మధ్యాహ్నం 2:43, సుబ్రహ్మణ్య రోడ్ కు మధ్యాహ్నం 3:28 , సకలేశ్‌పురకు సాయంత్రం 5:30, హాసన్ కు సాయంత్రం 6:13, శ్రావణబెళగొళకు సాయంత్రం 6:43 గంటలకు చేరుకుటుంది. మొత్తం ప్రయాణ సమయం 12 గంటల 55 నిమిషాలు ఉంటుంది. ఈ తిరుగు ప్రయాణ సేవ గురువారాలు తప్ప,వారానికి ఆరు రోజులు అందుబాటులో ఉంటుంది. రెండు రైళ్లలోనూ 16 కోచ్‌లు ఉంటాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రాత్రికి రాత్రే కోటీశ్వరులైన ఉద్యోగులు

వారి తలరాతను మార్చిన కంపెనీ షేర్లు..



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దిగ్గజం ఆంత్రోపిక్ ఇటీవలి పబ్లిక్ ఇష్యూ తర్వాత.. ఆ సంస్థ వ్యవస్థాపకులు బిలియనీర్లుగా, ఉద్యోగులు రాత్రికి రాత్రే మిలియనీర్లుగా మారడం ప్రపంచ వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది. 2021లో ఓపెన్‌ఏఐ నుండి బయటకు వచ్చి ఆంత్రోపిక్‌ను స్థాపించిన ఏడుగురు సహ-వ్యవస్థాపకుల ఉమ్మడి సంపద ప్రస్తుతం దాదాపు రూ. 8.97 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది బిలియనీర్లను సృష్టించిన కంపెనీలపై.. ప్రముఖ ట్రేడింగ్ సంస్థ అట్మోస్ నవంబర్ 2026లో నిర్వహించిన తాజా అధ్యయనం ఆసక్తికర విషయాలను వెల్లడించింది. దాదాపు 100 అగ్రశ్రేణి కంపెనీలను పరిశీలించిన ఈ నివేదికలో.. కేవలం కంపెనీని స్థాపించడం లేదా అందులో ఉద్యోగులుగా పనిచేయడం ద్వారా ఫోర్బ్స్ రియల్-టైమ్ బిలియనీర్ల జాబితాలో చోటు సంపాదించిన వారిని మాత్రమే లెక్కలోకి తీసుకున్నారు. బిలియనీర్ల సంఖ్య పరంగా ఆంత్రోపిక్ (7 మంది) అగ్రస్థానంలో ఉన్నప్పటికీ.. మొత్తం సంపద విలువ విషయంలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. ఆల్ఫాబెట్‌తో అనుబంధం ఉన్న ఐదుగురు బిలియనీర్ల ఉమ్మడి నికర విలువ ఏకంగా రూ. 51.98 లక్షల కోట్లుగా నమోదైంది. ఇందులో సహ-వ్యవస్థాపకులు లారీ పేజ్ (రూ. 25.14 లక్షల కోట్లు), సెర్గే బ్రిన్ (రూ. 23.13 లక్షల కోట్లు) ప్రధాన వాటాను కలిగి ఉండగా.. మాజీ సీఈఓ ఎరిక్ ష్మిత్, ప్రస్తుత సీఈఓ సుందర్ పిచాయ్, తొలి ఉద్యోగిని మరిస్సా మేయర్ ఈ జాబితాలో ఉన్నారు. ఆ తర్వాత ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఆరుగురు బిలియనీర్లతో రెండో స్థానంలో నిలిచింది. సహ-వ్యవస్థాపకులు మార్క్ జుకర్‌బర్గ్, ఎడ్వర్డో సావెరిన్, డస్టిన్ మోస్కోవిట్జ్‌లతో పాటు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేసిన సీన్ పార్కర్, షెరిల్ శాండ్‌బర్గ్, జెఫ్ రోత్‌షీల్డ్‌ల ఉమ్మడి సంపద రూ. 24.71 లక్షల కోట్లుగా ఉంది. నాడు ఏఐని శాసించిన దిగ్గజం నేడు దీన స్థితిలో.. రూ. లక్షల కోట్ల నష్టాలతో భోరుమంటున్న ఇన్వెస్టర్లు.. మరోవైపు, రష్యన్ బ్యాంకింగ్ దిగ్గజం 'ఆల్ఫా గ్రూప్'లో ముగ్గురు వ్యవస్థాపకులు (మిఖాయిల్ ఫ్రిడ్‌మన్, జర్మన్ ఖాన్, అలెక్సీ కుజ్మిచెవ్), ముగ్గురు ఉన్నతోద్యోగులతో కలిపి ఆరుగురు బిలియనీర్లు రూ. 4.17 లక్షల కోట్ల సంపదను ఆర్జించారు. స్విస్ మైనింగ్ సంస్థ 'గ్లెన్‌కోర్' ఇందులో ఒక ప్రత్యేకమైన ఉదాహరణగా నిలిచింది. ఇందులో ఒక్కరు కూడా వ్యవస్థాపకులు కానప్పటికీ, మాజీ సీఈఓ ఇవాన్ గ్లాసెన్‌బర్గ్ సహా ఆరుగురు ఉన్నత కార్యనిర్వాహకులు ఏకంగా రూ. 2.73 లక్షల కోట్ల సంపదను కూడబెట్టారు. ఆసియా నుండి చైనా కంపెనీలు సత్తా చాటగా.. బ్యాటరీ దిగ్గజం జూహూ (5 గురు బిలియనీర్లు - రూ. 5.92 లక్షల కోట్లు).. స్మార్ట్‌ఫోన్ సంస్థ షియోమి (5 గురు - రూ. 3.38 లక్షల కోట్లు), ఫోషాన్ హైటియన్ (5 గురు - రూ. 1.39 లక్షల కోట్లు) జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఇక ఈ ప్రతిష్ఠాత్మక ప్రపంచ జాబితాలో చోటు సంపాదించిన ఏకైక భారతీయ కంపెనీగా ఐటీ దిగ్గజం 'ఇన్ఫోసిస్' నిలిచింది. ఇన్ఫోసిస్‌ను స్థాపించిన ఐదుగురు బిలియనీర్ వ్యవస్థాపకుల ఉమ్మడి సంపద సుమారు రూ. 1.25 లక్షల కోట్లుగా అట్మోస్ నివేదిక అంచనా వేసింది. నరైన సమయంలో ఒక వినూత్న సంస్థను ప్రారంభించడం లేదా ప్రారంభ దశలో ఉద్యోగులుగా చేరి కంపెనీ వృద్ధిలో భాగస్వాములు కావడం ద్వారా అపారమైన సంపదను సృష్టించవచ్చని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

స్వీపం గా పని చేసిన బ్యాంకులోనే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగిన మహిళ..!



జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. మనం లైఫ్ ప్లాన్ చేసుకోవాలనుకుంటే.. దేవుడే మన లైఫ్ ను ప్లాన్ చేస్తాడు. ఇలానే ఓ మహిళ బ్యాంకులో స్వీపర్ గా జాయిన్ అయింది. కొద్ది సంవత్సరాల తర్వాతే అదే బ్యాంకులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అయింది. ఈ స్థాయికి చేరుకోవడంలో ఆ మహిళ పట్టుదల, కృషి చాలానే ఉంది. మన పట్టుదల, భగవంతుడి అనుగ్రహం ఏదైనా సాధించవచ్చని ఆ మహిళా మణి నిరూపించారు. ఇంతకీ ఆ మహిళ ఎవరూ.. స్వీపర్ నుంచి జనరల్ మేనేజర్ స్థాయికి ఎలా ఎదిగిందో చూద్దాం. మహారాష్ట్రంలోని ముంబైకి కొంత దూరంలో ఉన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఓ ఆడ బిడ్డ పుట్టింది. తల్లిదండ్రులు ఆమెకు తోండ్వాల్కర్ అని పేరు పెట్టారు. ఆమెకు చదువు అంటే చాలా ఇష్టం. అది గమనించిన తల్లిదండ్రులు ఆమెను బడికి పంపారు. ఆర్థిక పరిస్థితులు దిగజారడంతో ఆమెను స్కూల్ మాన్పించి.. పనికి పంపారు. ఆ తర్వాత 17 ఏళ్ల వయసులోనే ఆమెకు పెళ్లి చేశారు. ఆమె సదాశివ్ అనే వ్యక్తిని పెళ్లాడింది. సదాశివ్ ముంబైలోని ఓ స్టేట్ బ్యాంక్ ఇండియా బ్రాంచ్ లో బుక్ బైండర్ గా పని చేసేవాడు. ఈ క్రమంలోనే వారికి ఓ బాబు పుట్టాడు. ఒక రోజు వీరి కుటుంబం బస్సులో ప్రయాణం చేస్తుండగా.. రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సదాశివ్ చనిపోయారు. దీంతో తండ్వాల్కర్ 20 వయస్సులో భర్తను కోల్పోయి.. కొడుతో ఒంటరైంది. ఈశ్వరన్ ఆరుముగం: రైతు బిడ్డ.. కోట్లు సంపాదించిన సాఫ్ట్‌వేర్ కంపెనీ అధిపతి! అయితే ఆమె భర్త పని చేస్తున్న బ్యాంకులోకి వెళ్లి పని కావాలని కోరింది. దీంతో దరఖాస్తు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ చెప్పాడు. ఆమె దరఖాస్తు చేసుకుంది. దాదాపు రెండు నెలల తర్వాత అదే బ్రాంచ్ లో స్వీపర్ గా తీసుకున్నారు. ఆమె నెలకు రూ.65 జీతంతో పని చేశారు. అయితే ఆమెకు చదువు పై ఉన్న ఇష్టం పోలేదు. దీంతో సెకండ్ హ్యాండ్ 8,9, 10 తరగతుల బుక్స్ కొనుగోలు చేసి చదువుకుంది. 10 పాస్ అయింది. ఆ తర్వాత ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ లో పూర్తి చేసింది. ఈ క్రమంలోనే తన కొడుకును బండి పంపడం, ఇంటి అవసరాలు తీర్చుకోవడం కోసం కష్టపడింది. ఈ క్రమంలోనే ఎస్బీఐలో ఇంటర్నల్ పోస్టులు పడ్డాయి. దీంతో ఆమె దరఖాస్తు చేసి మొదటగా క్లార్క్ గా ఉద్యోగం సాధించారు. ఈ క్రమంలోనే ఆమె ప్రమోద్ ను రెండో పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత క్రమంగా ప్రమోషన్లు పొందారు, క్లార్క్ నుంచి నుంచి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. చీపురుతో ఊడ్చిన బ్యాంకులోనే పెన్ను పట్టి ఆఫిసర్ గా మారిన తోండ్వాల్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శమే. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

యాక్సెంచర్ బోనస్: షాకింగ్ ట్విస్ట్! జీతాల పెంపు కథ ఏమైంది



ప్రపంచ ప్రఖ్యాత ఐటీ దిగ్గజం యాక్సెంచర్ తన ఉద్యోగులకు బోనస్‌ను ప్రకటించింది. సాధారణంగా ఐటీ కంపెనీలు ఉద్యోగులకు ఇచ్చే జీతంతో పాటు బోనస్‌లు కూడా అందిస్తుంటాయి. అదే కోవలో యాక్సెంచర్ కూడా ఈ బోనస్ ప్రకటనను విడుదల చేసింది. యాక్సెంచర్‌లో పనిచేస్తున్న 8 లక్షల మంది ఉద్యోగుల్లో అత్యధికులు భారతీయులే. అందుకే ఈ సంస్థ చేసే ఏ ప్రకటన అయినా వేలాది మంది ఐటీ ఉద్యోగులపై ప్రభావం చూపుతుంది. ఈసారి, ఉద్యోగుల పనితీరు ఆధారంగా భారతీయ ఉద్యోగులకు 8% నుంచి 26% వరకు బోనస్ ప్రకటించింది. ఉద్యోగుల పనితీరు, నైపుణ్యాలు, సీనియారిటీ ఆధారంగా 8% నుంచి 26% వరకు బోనస్ మొత్తాన్ని అందించింది. కంపెనీ అంచనాలకు తగ్గట్టుగా అద్భుతమైన పనితీరు కనబరిచిన వారికి ఈ బోనస్ లభించింది. అదే సమయంలో, కంపెనీ ఆశించిన స్థాయిలో రాణించని ఉద్యోగులకు ఈసారి బోనస్ ఇవ్వలేదని సమాచారం. జెన్సన్ హువాంగ్ రాజీనామా: ఎన్విడియాలో అసలు ఏం జరిగింది ఉద్యోగులకు బోనస్‌ల విషయంలో మంచిగానే వ్యవహరించినా, చాలా మంది ఉద్యోగులకు ఏటా ఇచ్చే జీతాల పెంపును మాత్రం తాత్కాలికంగా నిలిపివేసింది. కంపెనీ ఖర్చులను నియంత్రించుకోవడానికి, స్థూల ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోవడానికే యాక్సెంచర్ జీతాల పెంపును తాత్కాలికంగా ఆపేసినట్లు తెలుస్తోంది. యాక్సెంచర్ కంపెనీలో ప్రతి నలుగురిలో ముగ్గురు ఉద్యోగులు భారత్‌లోనే పనిచేస్తున్నారు. కాబట్టి, జీతాలు, బోనస్‌లకు సంబంధించి కంపెనీ తీసుకునే ఇలాంటి నిర్ణయాలు భారత టెక్నాలజీ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. 2023, 2024 సంవత్సరాల్లో ఉద్యోగులకు జీతాల పెంపును నిలిపివేసిన ఈ సంస్థ, గత ఏడాది జూన్‌లో నామమాత్రపు పెంపును ఇచ్చింది. ఏడాది గడిచినా, ఇప్పటికీ జీతాల పెంపుపై ఎలాంటి ప్రకటన చేయలేదు. మైక్రోసాఫ్ట్ సర్వర్లు ఎందుకు డౌన్ అయ్యాయి.. ఇమెయిల్ నుండి సేవల వరకు ఆగిపోవడానికి ప్రధాన కారణం ఏంటంటే.. గత కొన్నేళ్లుగా యాక్సెంచర్ ఉద్యోగులకు జీతాల పెంపు, ప్రమోషన్లు ఇవ్వకుండా దాటవేస్తోంది. ఐటీ కంపెనీలకు గత కొన్ని సంవత్సరాలుగా సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. ఏఐ రాక, అమెరికా ఆర్థిక మాంద్యం వంటి కారణాలతో కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవడం, జీతాల పెంపును నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి.

రికార్డు స్థాయిలో కుప్పకూలిన బిట్ కాయిన్ ధర

భోరుమంటున్న క్రిప్టోకరెన్సీ షేర్ హోల్డర్లు..



ప్రపంచ క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో నెలకొన్న తీవ్ర అస్థిరత ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లను కూడా కుదిపేస్తోంది. అగ్రశ్రేణి క్రిప్టోకరెన్సీ 'బిట్‌కాయిన్' ధర వరుసగా పతనమవుతూ గత మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో.. క్రిప్టో మైనింగ్, ట్రేడింగ్, ఎక్స్ఛేంజ్ కార్యకలాపాల్లో ఉన్న అంతర్జాతీయ కంపెనీల షేర్లు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అమెరికాలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్‌లో వడ్డీ రేట్లను మరింత పెంచవచ్చన్న భయాలు, బలపడుతున్న డాలర్ విలువ పెట్టుబడిదారులను రిస్క్ ఆస్తులైన క్రిప్టోకరెన్సీల నుండి దూరం చేస్తున్నాయి. దీనికి తోడు ఇటీవల ఇరాన్-అమెరికా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షిత సాధనాల వైపు మళ్లిస్తుండటం బిట్‌కాయిన్ పతనానికి ప్రధాన కారణమైంది. బిట్‌కాయిన్ ధర తగ్గుదల ప్రభావం నేరుగా క్రిప్టో మైనింగ్ కంపెనీల ఆదాయ మార్జిన్లపై పడుతుండటంతో.. ఆయా సంస్థల స్టాక్‌లు తీవ్రంగా నష్టపోతున్నాయి. తాజా ట్రేడింగ్ గణాంకాల ప్రకారం.. ప్రముఖ మైనింగ్ సంస్థ 'హట్ 8' 8 షేర్లు ఏకంగా 6 శాతం కుప్పకూలాయి. అదేవిధంగా మరో రెండు దిగ్గజ బిట్‌కాయిన్ మైనింగ్ కంపెనీలు 'రియోట్ ప్లాట్‌ఫామ్స్' మరియు 'మారా హోల్డింగ్స్' ఒక్కొక్కటి 3.9 శాతం చొప్పున నష్టాలను చవిచూశాయి. విద్యుత్ మరియు నిర్వహణ ఖర్చులు స్థిరంగా ఉన్నప్పటికీ, తాము వెలికితీసే బిట్‌కాయిన్ల విలువ పడిపోవడం ఈ మైనింగ్ కంపెనీల లాభదాయకతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. బిట్‌కాయిన్ మళ్లీ కుప్పకూలబోతుందా.. కొంటే రోడ్డు పాలేనా.. బెంజమిన్ కోవెన్ అంచనాలివిగో.. కేవలం మైనింగ్ సంస్థలే కాకుండా, క్రిప్టో ట్రేడింగ్ సేవలు అందించే ప్లాట్‌ఫామ్‌లు, భారీ ఎత్తున బిట్‌కాయిన్ నిల్వలు కలిగిన కార్పొరేట్ సంస్థల షేర్లు కూడా ఇన్వెస్టర్ల అమ్మకాలకు గురయ్యాయి. రిటైల్ ట్రేడింగ్ యాప్ 'రాబిన్‌హుడ్' షేర్లు 3.2 శాతం క్షీణించగా, బిట్‌కాయిన్‌ను తమ ప్రధాన రిజర్వ్ ఆస్తిగా కలిగి ఉన్న 'స్ట్రాటజీ.కామ్' షేర్లు 2.1 శాతం మేర పడిపోయాయి. ఇక అమెరికాకు చెందిన అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజ్ 'కాయిన్‌బేస్' షేర్లు సైతం 0.5 శాతం నష్టంతో ట్రేడయ్యాయి. క్రిప్టో మార్కెట్లో ట్రేడింగ్ వాల్యూమ్‌లు తగ్గితే ఎక్స్ఛేంజ్‌ల కమీషన్ ఆదాయానికి గండిపడుతుందన్న ఆందోళన ఇందుకు కారణమైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే బిట్‌కాయిన్ బలహీనత కేవలం డిజిటల్ కరెన్సీలకే పరిమితం కాకుండా.. వాటితో ముడిపడి ఉన్న స్టాక్ మార్కెట్ రంగాలను కూడా తనతో పాటు కిందికి లాగుతోందని స్పష్టమవుతోంది. అటు స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల నుండి సంస్థాగత మదుపర్ల నిధులను ఉపసంహరించుకోవడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. రాబోయే రోజుల్లో విడుదల కానున్న అమెరికా ఆర్థిక గణాంకాలు, ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాలపైనే బిట్‌కాయిన్ తదుపరి కదలికలు ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. బిట్‌కాయిన్ తన కీలక మద్దతు స్థాయిలను నిలబెట్టుకోలేకపోతే, క్రిప్టో ఆధారిత షేర్లలో మరికొంత కాలం పాటు ఒడుదొడుకులు కొనసాగే అవకాశం ఉన్నందున మదుపర్లు అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

అక్టోబర్‌లో మ్యూచువల్ ఫండ్లు కొనుగోలు చేసిన లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ ఇవే..!



అక్టోబర్ లో మ్యూచువల్ ఫండ్ మేనేజర్లు కొన్ని కంపెనీలలో తమ పెట్టుబడులను పెంచుకుంటూ, మరికొన్నింటిలో తమ వాటాలను తగ్గించుకున్నారు. మ్యూచువల్ ఫండ్లు కొనుగోలు చేసిన, అలాగే విక్రయించిన లార్జ్, మిడ్, స్మాల్-క్యాప్ స్టాక్స్ ఉన్నాయి. అక్టోబర్ 2026లో మ్యూచువల్ ఫండ్ షేర్ హోల్డింగ్స్‌లో అత్యధిక పెరుగుదల, తగ్గుదలను నమోదు చేసిన ప్రతి మార్కెట్-క్యాప్ విభాగంలోని స్టాక్స్ ఏమిటో చూద్దాం. మ్యూచువల్ ఫండ్లు అక్టోబర్ లార్జ్ క్యాప్ స్టాక్ అయిన మాక్స్ హెల్త్‌కేర్ హోల్డింగ్స్ పెంచుకున్నాయి. మ్యూచువల్ ఫండ్స్ వద్ద ఉన్న ఈ కంపెనీ షేర్ల సంఖ్య నెలవారీగా 15.6 శాతం పెరిగి 2.10 కోట్లకు చేరుకుంది. దీని తర్వాత ఐటీసీ నిలిచింది. మ్యూచువల్ ఫండ్ షేర్ హోల్డింగ్స్ 13.3% పెరిగి 235.41 కోట్ల షేర్లకు చేరుకున్నాయి. మ్యూచువల్ ఫండ్ హోల్డింగ్స్‌లో పెరుగుదలను చూసిన లార్జ్-క్యాప్ స్టాక్‌లలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, నెస్లే ఇండియా కూడా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్లు లార్జ్ క్యాప్ స్టాక్ ల్లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లను ఎక్కువగా విక్రయించారు. ఫండ్ల హోల్డింగ్స్ నెలవారీగా 3.5% తగ్గి 24.92 కోట్ల షేర్లకు పడిపోయాయి. బజాజ్ ఆటో 3.4% క్షీణతతో దాని తర్వాతి స్థానంలో నిలవగా, కోల్ ఇండియా మ్యూచువల్ ఫండ్ వాటాలు 2.5% తగ్గాయి. ఇన్ఫోసిస్, ఓఎన్‌జీసీలలో కూడా వాటాలు చెరో 2.1% మేర తగ్గాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి తగ్గిన పెట్టుబడులు..! మిడ్-క్యాప్ స్టాక్స్‌లో రైల్ వికాస్ నిగమ్ స్టాక్ ను మ్యూచువల్ ఫండ్ ఎక్కువగా హోల్డ్ చేస్తున్నాయి. మ్యూచువల్ ఫండ్స్ వద్ద ఉన్న షేర్ల సంఖ్య నెలవారీగా 25.4% పెరిగి 0.63 కోట్లకు చేరుకుంది. దీని తర్వాత ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ నిలిచింది. మ్యూచువల్ ఫండ్ల వద్ద వీటి షేర్లు 18.4% పెరిగి 3.17 కోట్ల షేర్లకు చేరుకున్నాయి. మ్యూచువల్ ఫండ్లు మిడ్ క్యాప్ స్టాక్ ల్లో పతంజలి ఫుడ్స్ షేర్లను ఎక్కువగా విక్రయించాయి. దీని తర్వాత సుజ్లాన్ ఎనర్జీ 14.7% క్షీణతతో నిలవగా, ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ 8.2% పతనాన్ని నమోదు చేసింది. స్మాల్-క్యాప్ స్టాక్స్‌లో సెమిండియా ప్రాజెక్ట్స్ లో మ్యూచువల్ ఫండ్లు వాటాలను పెంచుకున్నాయి. నాట్కో ఫార్మా ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. మ్యూచువల్ ఫండ్లలో ఈ కంపెనీ షేర్ల232.5% పెరిగి 1.31 కోట్ల షేర్లకు చేరుకున్నాయి. స్మాల్ క్యాప్ విభాగంలో మ్యూచువల్ ఫండ్లు ఐడిబిఐ బ్యాంక్ షేర్లను ఎక్కువగా విక్రయించాయి. ఆ తర్వాతి స్థానంలో ఎమ్వీ ఫోటోవోల్టాయిక్ ఉంది. ఆ తర్వాత చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ ఉంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని



త్రిగుణ్ 'జంగా' గ్లింప్స్ విడుదల.. రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టిన హీరో!

శ్రీమతి పనిత కిలారి సమర్పణలో ఆర్‌కె ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై రమ్య కిలారి, జయచంద్ర నాయుడు కిలారి నిర్మిస్తున్న సరికొత్త చిత్రం 'జంగా'. కెవిన్ గడ్డం (శ్రీహరి) దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను ప్రముఖ దర్శకులు రాంగోపాల్ వర్మ తాజాగా విడుదల చేశారు. త్రిగుణ్ కెరీర్‌లో ఇది సరికొత్త మైలురాయిగా నిలవనుందని ఈ గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో త్రిగుణ్ సరసన నేహా పఠాన్ నటించగా, వరలక్ష్మీ శరత్ కుమార్, ఆనంత్, మధుసందన్, గగన్ విహారి, చందు గౌడ, సమీర్, నాగ మహేష్, భూపాల్ రాజు, రఘు కారుమంచి, రచ్చ రవి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'కొన్ని లక్షల ఏండ్లు పట్టింది.. పశువు మనిషి అవ్వడానికి.. మళ్లీ పశువు అవుతానంటే నేను ఒప్పుకోను.. మనిషి పశువు అయితే.. మరణం వదం అయితాది' అంటూ త్రిగుణ్ చెప్పిన శక్తివంతమైన డైలాగ్స్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. రా అండ్ రస్టిక్ లుక్‌లో త్రిగుణ్ కనిపిస్తుండగా, మరోనైపు వరలక్ష్మీ శరత్ కుమార్ కూడా పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. మానవ భావోద్వేగాలు, పుట్టుక-చావుల మధ్య ఉండే సంక్లిష్టతలు, ఆధ్యాత్మిక కోణాలను స్పృశిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు కృష్ణ సౌరభ్ సంగీతం అందిస్తుండగా, వంకట్ సి. దిలీప్ కెమరామన్‌గా, ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రసాద్ వర్మ, ప్రేమ్ రాజ్ మాటలు అందిస్తుండగా, కాసర్ల శ్యాం, పూర్ణాచారి, కల్యాణ్ చక్రవర్తి పాటలు రాస్తున్నారు. విభిన్న కథాంశంతో వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు రానుందనే దానిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.

వారణాసి మూవీ.. వాయిదా పడే ఛాన్స్!



మహేశ్ బాబు- రాజమౌళి కాంబోలో వస్తోన్న మోస్టి అడ్వంచరసి మూవీ వారణాసి. పీరిధ్వరి కాంబోలో వస్తోన్న తొలి చిత్రం కావడంతో అప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించనుంది. మలయాళ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుందని ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌కు సంబంధించిన ఓ టాక్ వైరల్‌గా మారింది. వారణాసి వాయిదా పడనుందనే వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ముందుగా ప్రకటించిన తేదీకి రాకపోవచ్చని లేటేస్ట్ టాక్. వచ్చే ఏడాది ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చే ఛాన్స్ ఉందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. మహేశ్ బాబు బర్డ్ డే ఆగస్టు 9న కావడంతో అదే నెలలో విడుదలకు ప్లాన్ చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే మహేశ్ బాబు ఫ్యాన్స్‌కు డబుల్ బొనాంజా లభించనుంది. బర్డ్ డేతో పాటు వారణాసి మూవీని సెలబ్రేట్ చేసుకునే ఛాన్స్ అభిమానులకు దక్కనుంది. కాగా..ఈ చిత్రంలో మహేష్ బాబు రుద్ర పాత్రలో కనిపించనున్నారు. రామాయణ ఎపిసోడ్‌లో కాసేపు శ్రీరాముడిగానూ కనువిందు చేయనున్నారు. ప్రియాంక చోప్రా మందాకిని పాత్ర పోషిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభగా కనిపించనున్నారు.



టాలీవుడ్‌లో మరో వాయిదా.. రష్మిక 'మైసా' రిలీజ్ డేట్ మారనుందా?

టాలీవుడ్‌లో సినిమాల వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే పలు భారీ చిత్రాలు అనుకున్న తేదీలకు రాలేకపోతుండగా, తాజాగా ఆ జాబితాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ మూవీ 'మైసా' కూడా చేరినట్లు ఫిలిం నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో రష్మిక తొలిసారిగా ఒక గిరిజన యువతిగా మైసా అనే ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు. తన జాతికి జరిగిన అన్యాయంపై పోరాడే ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడా తీసుకున్నారు. డూపి లేకుండా రిస్కీ ఫైట్ సీక్వన్స్‌లలో నటించినట్లు ఇటీవల విడుదలైన టీజర్ ద్వారా స్పష్టమైంది. రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రష్మిక కరీర్‌లోనే బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్‌గా మారుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ముందుగా ఈ సినిమాను నవంబర్ 27న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో ఈ విడుదల తేదీ మారే అవకాశం ఉందని తెలుస్తోంది. నవంబర్ 27కి బదులుగా సరిగ్గా వారం రోజులు ఆలస్యంగా డిసెంబర్ 4న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ యోచిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై సినిమా నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం వ్యక్తిగత కారణాల వల్ల విదేశీ టూర్‌లో ఉన్న రష్మిక, ఆ ప్రయాణం ముగిసిన వెంటనే సినిమా ప్రమోషన్లలో వేగం పెంచనున్నారు. రావు రమేష్, సముద్రఖని, గురు సోమసుందరం, రుశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

100 అడుగుల క్రేన్ నా కళ్లముందే.. భయంతో వణికిపోయా



సినిమా చూడటానికి తెరపై అందంగానే ఉంటుంది. కానీ తెర వెనక చాలా కష్టంతో పాటు అప్పుడప్పుడు ప్రమాదాలూ జరుగుతుంటాయి. కమల్ హాసన్ 'ఇండియన్ 2' షూటింగ్ సందర్భంగా అలాంటి ఓ ఘోర ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. అయితే తాను ఆ ప్రమాదంలో చనిపోయేదాన్ని అని చెప్పిన కాజల్.. ఎలా బతికి బయటపడ్డానో తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. 'వారం క్రితం సింగపూర్‌లోని నా మైనపు విగ్రహావిష్కరణ జరిగింది. అందులో పాల్గొని తిరిగి ఇండియన్ 2(భారతీయుడు 2) షూటింగ్ కోసం చెన్నై వచ్చాను. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే యాక్షన్ సీన్స్ రాత్రిపూట తీస్తున్నారు. నేను 80ఏళ్ల మహిళగా మేకప్‌లో ఉన్నా. సాధారణంగా మా సీన్స్ లేకపోతే మానిటర్ దగ్గర కూర్చుని చూస్తుంటాం. కానీ ఆ రోజు అక్కడ కూర్చోలేదు. నడుచుకుంటూ ముందుకు వెళ్తుంటే, ఉన్నట్టుండి 100 అడుగుల భారీ క్రేన్ నా కళ్ల ముందే కూలిపోయింది. నా మీద కూడా క్రేన్ పడిపోయిందేమో అనుకున్నా' 'మొదట నేను చనిపోయేదాన్ని. కానీ ఎవరో నన్ను చేయిపట్టుకుని వెనక్కి లాగారనిపించింది. కళ్ల ముందే ప్రమాదం జరగడంతో భయంతో వణికిపోయాను. కదలకుండా ?అక్కడే ఉండిపోయాను. ఒక్కసారి తేరుకుని అందరితో కలిసి పరిగెత్తడం మొదలుపెట్టాను. ఆ సంఘటన తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్లు జలదరిస్తుంది. దేవుడి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను. అప్పటి నుంచి కృష్ణుడి భక్తురాలిగా మారిపోయా' అని కాజల్ సదరు ప్రమాదం గురించి చెప్పుకొచ్చింది. 'ఇండియన్ 2' విషయానికొస్తే చాలా కష్టాలుపడి 2024లో థియేటర్లలో రిలీజైంది. నిర్మాతకు ఘోరమైన నష్టాలు మిగిల్చింది. దర్శకుడు శంకర్ కూడా దారుణమైన విమర్శలు ఎదుర్కొన్నారు. అప్పటినుంచి శంకర్ మరో కొత్త మూవీ చేయలేదు. ప్రస్తుతం 'ఇండియన్ 3' షూటింగ్ జరుగుతోంది. వచ్చే ఏడాది దీని రిలీజ్ ఉండే అవకాశముంది.

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.